మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

ANU FURNITURE®
HYDERABAD | BENGALURU
Call: +91 9100913033, 8688003033
RECLINER
SOFA SET 3+1+R1
Now at ₹39,990/-



Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 26 గురువారం | సెప్టెంబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 10
Navabhoomi daily fallows..

## చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు

- అదే నా జీవిత లక్ష్యం
- ఆర్.కృష్ణయ్య స్పష్టీకరణ
- దేశవ్యాప్తంగా బీసీలకు న్యాయం
- రాజకీయాలకు అతీతంగా
- త్వరలో ఉద్యమం



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** బీసీ ఉద్యమం బలోపేతానికే తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు చెప్పారు.
దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలన్నారు.

## పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తాం

- పాలమూరు-రంగారెడ్డి మాకు
- అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రి జూపల్లి కృష్ణారావుతో
- కలిసి జడ్చర్లలో పర్యటన
- కిష్టారంలోని ఉదండాపూర్
- జలాశయం పనుల పరిశీలన



2

**జడ్చర్ల-నవభూమి:** తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు 'పాలమూరు-రంగారెడ్డి' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి

## సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు

- సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర: చంద్రబాబు
- విరాళాల కోసం రాష్ట్ర ప్రజలంత బ్రహ్మాండంగా స్పందించారు
- వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే ముందుకొచ్చారు
- వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు
- రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం
- మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది

2



ఫైల్

**విజయవాడ-నవభూమిబ్యూరో:** వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
"పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మరోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగాం.
విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు.

## మూసీ ప్రక్షాళనకు ముందడుగు



- మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టుకు కీలక ముందడుగు
- అత్తాపూర్ వద్ద మూసీనదిలో నిర్మాణాలను పరిశీలించిన ఆర్డీఓ
- 4 బృందాలుగా ఏర్పడిన అధికారులు వివరాల సేకరణ
- నిర్వాసితులకు డబల్‌బెడ్‌రూం ఇళ్లు ఇచ్చేందుకు సిద్ధం
- నదిగర్భంలో, బఫర్‌జోన్‌లో 10,200 నిర్మాణాల గుర్తింపు
- జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టుకు కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ వద్ద మూసీ నదిలో నిర్మాణాలను ఆర్డీవో వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు.
నాలుగు బృందాలుగా ఏర్పడిన అధికారులు మూసీ నదిపై ఉన్న అక్రమ నిర్మాణాలను పరిశీలిస్తున్నారు. నివాసాలు, దుకాణాల అనుమతుల వివరాలు సేకరిస్తున్నారు. పనులను ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చేందుకు సర్కారు సిద్ధమైంది.
నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 16 వేల ఇళ్లను మూసీ నిర్వాసితులకు ఇచ్చేలా మంగళవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. కొన్ని నెలలుగా 3 జిల్లాల పరిధిలోని మూసీ నదిపై సర్వే జరిగింది. రెవెన్యూ అధికారులు నదిగర్భంలో, బఫర్‌జోన్‌లో 10,200 నిర్మాణాలను గుర్తించారు.
వాటిలో ఎవరెవరు ఉన్నారో గుర్తించేందుకు బుధవారం నుంచి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు.

## వైసీపీకి మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్ రాజీనామా



2

**విశాఖపట్నం-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య రాజీనామా చేసిన 24 గంటల్లోనే మాజీ ఎమ్మెల్యే, వుడా మాజీ చైర్మన్ ఎస్ఏ రెహ్మాన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను వైసీపీ అధ్యక్షుడు , మాజీ సీఎం జగన్‌కు పంపారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభు త్వం మైనారిటీ సంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. కాగా ముగ్గురు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, మోపి దేవి వెంకటరమణ, కృష్ణయ్య రాజీనామా చేసిన విషయం తెలిసిందే.
**ఉత్తరాంధ్రా రాజకీయాల్లో..**బొత్స సత్యనారాయణకు ఉత్తరాంధ్రా రాజకీయాలపై పట్టు ఉండటంతో పాటు ఆర్థికంగా, సామాజికంగా ఆ ప్రాంతంలో బలమైన వ్యక్తి కావడంతో ఉమ్మడివిశాఖపట్టణం జిల్లా

## నెయ్యి కల్తీపై పోలీసులకు టీటీడీ ఫిర్యాదు

**తిరుపతి-నవభూమిబ్యూరో:**తిరుమల తిరుపతి లడ్డూ ఘటనపై ఏపీలో పెద్ద దుమారమే రేగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. ఇతర పార్టీల నేతలు కూడా స్పందిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఇందుకు సంబంధించి రాష్ట్ర సిట్ ను ఏర్పాటు చేసింది. సిట్ విచారణ చేయనున్నది.
**దుర్గగుడిలో అదే పరిస్థితి.. ప్రభుత్వం సీరియస్..**
అయితే, తాజాగా టీటీడీ ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఏఆర్ డెయిరీ సంస్థపై చర్యలు తీసుకోవాలంటూ తిరుపతి తూర్పు పీఎస్ లో టీటీడీ అధికారులు చేశారు. నిబంధనలు అతిక్రమించి కల్తీ నెయ్యి సరఫరా చేశారంటూ ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలంటూ అందులో టీటీడీ కోరింది.

## 14 జిల్లాలకు ఎల్లో అలర్ట్



- జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు
- ఆయా జిల్లాలను హెచ్చరించిన వాతావరణశాఖ
- గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులూ వీసే ఛాన్స్
- హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఉత్తర తెలంగాణలోని 14 జిల్లాల్లో బుధవారం, గురువారం భారీ వర్షాలు కురిసే అవకాముందని వాతావరణశాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. బుధవారం ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగా లులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. గురువారం ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫా బాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు వచ్చే అవకాశముందని వాతావరణశాఖ పేర్కొంది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులూ వీస్తాయని వెల్లడించింది. బుధవారం హైదరాబాద్‌లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, గురు వారం తేలికపాటి వర్షాలు కురిసే అవకాముందని తెలిపింది. పశ్చిమ - మధ్య బంగాళాఖాతం దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగిన అల్పపీడనం బలహీనపడినట్లు తెలిపింది.

## లడ్డూ కల్తీ ఆరోపణలపై జగన్ సంచలన నిర్ణయం

- 28న అన్ని ఆలయాల్లో పూజలు
- వైసీపీ శ్రేణులకు జగన్ పిలుపు
- ఇదంతా చంద్రబాబు కుట్ర
- ఆరోపించిన వైసీపీ నేత జగన్

2



**విజయవాడ-నవభూమిబ్యూరో:**తిరుపతి లడ్డూ కల్తీ అంశం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్న వేళ వైసీపీ అధినేత జగన్ కీలక ప్రకటన చేశారు. తిరుపతి లడ్డూ కల్తీ జరిగిందని అసత్య ప్రచారం చేసి చంద్రబాబు నాయుడు తిరుమల, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేశాడని ఫైర్ అయ్యారు.
చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో సెప్టెంబరు 28న పూజల్లో పాల్గొనాలని వైసీపీ శ్రేణులకు

## చైనాకు షాక్ ఇవ్వనున్న భారత్


- ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు
- తయారీ రంగంపై భారత్ ప్రత్యేక దృష్టి
- దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచే ప్రయత్నాల్లో భారత్
- 5 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలన్న లక్ష్యం
- ఆసియా పవర్ ఇండెక్స్‌లో జపాన్‌ను వెనక్కి నెట్టి
- మూడోదేశంగా అవతరించిన భారత్
- త్వరలో చైనాను అధిగమించే ఛాన్స్



2

## మోహన్‌బాబు ఇంట్లో చోరీ

- పనిమనిషి నాయక్ పదిలక్షలతో
- పారిపోయినట్లు పోలీసులకు
- మోహన్‌బాబు ఫిర్యాదు



**జల్‌పల్లి(హైదరాబాద్)-నవభూమి:** సీనియర్ నటుడు మోహన్ బాబు ఇంట్లో చోరీ జరిగింది. రెండు రోజుల కిందట జల్‌పల్లిలోని తన నివాసంలో దొంగతనం జరిగిందంటూ మోహన్‌బాబు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిన్న రాత్రి రాచకొండ పోలీసులకు కంప్లయింట్ చేశారాయన! తన ఇంట్లో పని చేసే నాయక్ అనే వ్యక్తి పది లక్షలతో పారిపోయాడంటూ మోహన్‌బాబు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు తిరుపతిలో నాయక్‌ను అదుపులో తీసుకున్నట్టు సమాచారం.

## పరారీలో యూట్యూబర్ హర్షసాయి

- ఫోన్లు సైతం స్విచ్ ఆఫ్
- హర్ష కోసం పోలీసులు జల్లెడ
- హర్షసాయి కుటుంబం కూడా అజ్ఞాతంలోకి..

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:**అత్యాచార కేసులో నిందితుడిగా ఉన్న యూట్యూబర్ హర్షసాయి పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నాడు. తన కోసం పోలీసులు జల్లెడ పడుతున్నారని తెలుసుకుని ఫోన్లు సైతం స్విచ్ ఆఫ్ చేసినట్లు తెలుస్తోంది. ఇక హర్షసాయి కుటుంబం కూడా ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయిందని, వాళ్ల ఆచూకీ కూడా తెలియడం లేదని పోలీసులు చెబుతున్నారు. కాగా.. హర్షసాయి తనని ప్రేమ, పెళ్లి పేరుతో మోసం

## మాగుంట పార్వతమ్మ కన్నుమూత

- మాగుంట కుటుంబంలో విషాదం..
- అనారోగ్య సమస్యలతో మాగుంట
- సుబ్బరామిరెడ్డి సతీమణి మృతి
- ఎమ్మెల్యేగా గెలిచిన మాగుంట పార్వతమ్మ

2



**ఒంగోలు-నవభూమిబ్యూరో:** టీడీపీ నేత, ఒంగోలు లోక్‌సభ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.. ఒంగోలు మాజీ ఎంపీ, దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ అనారోగ్యంతో కన్నుమూశారు.
గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోన్న ఆమె.. చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.. అయితే, ఆస్పత్రిలో చికిత్స పొందుతూబుధవారం ఉదయం మృతిచెందారు.. దీంతో ఎంపీ మాగుంట ఇంట్లో విషాదం చోటు చేసుకుంది.. కాగా, మాగుంట పార్వతమ్మ కావలి శాసనభ్యురాలిగా కూడా పనిచేశారు. చాలా సున్నితమైన స్వభావం కలిగిన నేతగా.. అందరని ఆదుకునే మనిషిగా గుర్తింపు పొందారు. అయితే, ఇటీవలే మాగుంట సుబ్బారామిరెడ్డి కుమారుడు కన్నుమూశాడు.. ఇప్పుడు మాగుంట పార్వతమ్మ చనిపోవడంతో.. ఆ కుటుంబంలో వరుస మరణాలు సంభవించి.. విషాదం నెలకొంది.
కాగా, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాళెంలో బెజవాడ రామారెడ్డి దంపతులకు 1947 జూలై 27న జన్మించారు పార్వతమ్మ.. ఆమె కస్తూరి

## రథం కాల్చిన నిందితుడి అరెస్ట్

- శ్రీరాముల వారి రథానికి నిప్పు
- కనేకల్ మండలం హనకనహాళ్ ఘటన
- 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు

2

**అనంతపురం-నవభూమిబ్యూరో:** అనంతపురం జిల్లా కనేకల్ మండలం హనకనహాళ్ గ్రామంలో రామాలయం రథానికి నిప్పు పెట్టిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రథానికి నిప్పు పెట్టినవారు ఎవరైనా సహించలేదని దర్యాప్తును ముమ్మరం చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన జిల్లా ఎస్పీ జగదీష్ అండ్ టీం 24 గంటల్లోనే రామాలయం రథానికి నిప్పు పెట్టిన నిందితులను అరెస్టు చేశారు.
సెప్టెంబర్ 23న అర్ధరాత్రి సమయంలో అనంతపురం జిల్లా కనేకల్ మండలం హనకనహాళ్ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు శ్రీరాముల వారి రథానికి నిప్పు పెట్టారు. మండపంలో భద్రపరిచిన ఉండగా దుండగులు ఈ పని చేశారు. తాళాలు పగులకొట్టి, మండపంలోకి ప్రవేశించి రథంపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. విషయం తెలుసుకున్న స్థానికులు మంటలు ఆర్పారు. అప్పటికే రథం ముందు భాగం కాలిపోయింది.
ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో హుటాహుటిన గ్రామానికి

## జానీ మాస్టర్‌కి 4 రోజుల కస్టడీ

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:**ప్రముఖ టాలీ వుడ్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కి 4 రోజుల కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌ని లైంగికంగా వేధించిన కేసులో అరెస్టైన జానీ మాస్టర్‌ని విచారించేందుకు తమకు 5 రోజుల కస్టడీ కావాలంటూ నార్సింగి పోలీసులు పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన రంగారెడ్డి



2



## రాబోయే రెండురోజులు భారీ వానలే.. ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ..

**హైదరాబాద్-నవభూమి** తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తుందని పేర్కొంది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తం ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది దక్షిణం వైపు వంగి ఉందని తెలిపింది. దాంతో బుధవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.పలుచోట్ల ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు భారీ వర్షాలు పడేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. వరంగల్, హన్మకొండ, ఖమ్మం, మహబూబాబాద్, జనగాంతో పాటు పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.




## ప్రియుడితో తల్లి, చూసిన కొడుకును ఏం చేసిందంటే




**జగిత్యాల: -నవభూమి:** మంచి అనేది లేకుండా పోయింది. బంధాలు, బంధుత్వం అనే మాట లేదు. పేగు తెంచుకొని పుట్టిన పిల్లలపై మమకారం చూపించడం లేదు కొందరు. తమ సుఖం కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడో ఓ చోట నిత్యం వెలుగుచూస్తున్నాయి. జగిత్యాల జిల్లా జగ్గాసాగర్‌లో కూడా ఇలాంటి ఇన్సిడెంట్ జరిగింది. చేతికొచ్చిన కుమారుడి చావుకు కన్న తల్లి కారణమైంది.మెట్ పల్లి మండలం జగ్గసాగర్ గ్రామంలో ప్రతాప్ కుటుంబం ఉంటుంది. ఇతనికి భార్య, కుమారుడు ప్రభాస్ ఉన్నాడు. ఉపాధి కోసం ప్రతాప్ దుబాయ్ వెళ్లాడు. అతని భార్య ప్రవర్తన బాగోలేదు. వివాహేతర సంబంధం కొనసాగిస్తుండేది. కుమారుడు ప్రభాస్ ఉనప్పటికీ భయం లేకుండా వ్యవహరించేది. అలా ఓ రోజు ప్రియుడితో కలిసి ఏకాంతంగా ఉంది. అంతలో ఇంట్లోకి వచ్చిన ప్రభాస్.. వారిద్దరిని చూసి గొడవ పడ్డాడు. తల్లి ప్రియుడు మరొకరితో కలిసి ప్రభాస్‌పై దాడి చేశాడు. ఆ తర్వాత తల్లి కుమారుడిని దూషించిందని తెలిసింది. తీవ్ర మనస్తాపానికి గురయిన ప్రభాస్ పురుగుల మందు తాగాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశాడు.
కుమారుడు పురుగుల మందు తాగాడని దుబాయ్‌లో ఉన్న తండ్రి ప్రతాప్ తల్లడిల్లి పోయాడు. వెంటనే స్వగ్రామం వచ్చేశాడు. కానీ ఏం లాభం.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రభాస్ కన్నుమూశాడు. అతని మృతదేహం ఇంటికి తీసుకొచ్చిన తర్వాత చుట్టుపక్కల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాస్ తల్లిని చితక్కొట్టారు. కొడుకునే హతమార్చిన తల్లి తన ప్రాణాలకు భద్రత లేదని ప్రతాప్ అంటున్నారు. భార్య పేరు మీద ఉన్న ఇల్లు, భూమి తన పేరు మీద రాయాలని భీష్మించుకొని కూర్చొన్నాడు. దాంతో ప్రభాస్ అంత్యక్రియలు ఆలస్యం అయ్యాయి. పెద్ద మనుషుల నచ్చుజెప్పడంతో ప్రతాప్ అంగీకరించారు. విషాదం..ప్రభాస్ మృతితో జగ్గసాగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. అతని తల్లిపై స్థానికులు దాడి చేశారు. గొడవ జరుగుతుందని తెలిసి పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ప్రభాస్ తల్లిని అదుపులోకి తీసుకున్నారు. కుమారుడిని భార్య హత్య చేసిందని ప్రతాప్ ఫిర్యాదు చేయడంతో అరెస్ట్ చేశారు. కేసు విచారణ జరుగుతుంది.

## వనపర్తి జిల్లాలో కానిస్టేబుల్ మిస్సింగ్?.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**వనపర్తి -నవభూమి:** వనపర్తి జిల్లాలో ఓ కానిస్టేబుల్ రామకృష్ణ పీసీ నంబర్ (2234) మిస్సింగ్ కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. పానగల్ పోలీస్ స్టేషన్‌పరిధిలో విధు లు నిర్వహిస్తున్న రామకృష్ణ గత రాత్రి నుంచి కనిపించకుండా పోయాడు. పానగల్ పీఎస్ నుంచి ఎస్కార్ట్ పీసీగా చివరిసారిగా విధులను నిర్వహించాడు.ఆ తర్వాత రామకృష్ణ జాడ లేకుండా పోవడంతో.. అతని భార్య మంజుల పోలీసులకు ఫిర్యాదు చేసింది. కాగా, ఆర్థిక ఇబ్బందులతో విధులకు నిర్వర్తించ లేకపోతున్నానని తన భార్య మంజులకు మెసేజ్ చేసి రామకృష్ణ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేస్తాం

**(1వపేజీ తరువాయి)**ఆయన పర్యటించారు.
కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను కూడా భారాస ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను మంత్రులు పరిశీలించారు.

## జానీ మాస్టర్‌కి 4 రోజుల కస్టడీ

**(1వపేజీ తరువాయి)**కోర్టు తీర్పును బుధవారానికి వాయిదా వేసింది. ఈ క్రమంలోనే నేడు నార్సింగ్ పోలీసులు కోరినట్లు 5 రోజులు కాకుండా 4 రోజుల పాటు జానీ మాస్టర్ కస్టడీని వారికి అప్పగిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ థర్డ్ డిగ్రీ ప్రయోగించొద్దని, న్యాయవాది సమక్షంలో విచారణ జరపాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. కాగా.. ఇప్పటికే జానీ మాస్టర్‌కు ఉప్పరపల్లి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించగా, ప్రస్తుతం నిందితుడు చంచల్ గూడ జైల్లో ఉన్నాడు.
ఇదిలా ఉంటే జానీ మాస్టర్ దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్న ఓ యువతి తనను జానీ ఐదేళ్లుగా బెదిరించి అత్యాచారం చేస్తున్నాడని, విషయం బయటకు చెబితే సినిమా అవకాశాలు రాకుండా చేస్తానని బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని సెప్టెంబర్ 15న రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో జానీ మాస్టర్ అయియాజ్ షేక్ జానీపై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన రాయదుర్గం పోలీసులు.. ఆ తర్వాత కేసును నార్సింగి ఠాణాకు బదిలీ చేశారు. ఈ క్రమంలోనే బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసిన నార్సింగ్ పోలీసులు యువతి మైనర్‌గా ఉన్నప్పటి నుంచి జానీ లైంగిక దాడి చేస్తున్నట్లు నిర్ధారించుకుని ఎఫ్ఐఆర్‌లో అదనంగా పోక్సో సెక్షన్‌ను చేర్చారు.అయితే అప్పటికే తనపై అత్యాచారం కేసు నమోదైందని తెలుసుకున్న జానీ మాస్టర్ పరారైపోయాడు.

## ఇంటి ముందు మూత్రం పోశాడని దాడి.. చివరికి యువకుల పరిస్థితి..



**హైదరాబాద్-నవభూమి:** అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో ఓ వ్యక్తి చేసిన పని అతని ప్రాణాల మీదకు తెచ్చింది. తప్పతాగిన అజయ్ అనే వ్యక్తి ఓ ఇంటి ముందు మూత్రం పోయడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. అతను చేసిన పనికి కాలనీవాసులంతా మూకుమ్మడిగా దాడి చేశారు. రాళ్లు, కర్రలతో విచక్షణారహితంగా కొట్టడంతో బాధితుడికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈనెల 23న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.
అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధి నాగిరెడ్డి కాలనీలో దారుణ ఘటన వెలుగు చూసింది. అజయ్, మోహన్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు ఫూటుగా మద్యం సేవించారు. మద్యం మత్తులో అజయ్ ఓ ఇంటి ముందు మూత్రం పోశాడు. ఈ ఘటనను చూసిన స్థానికులు అతని చేష్టలను తీవ్రంగా ఖండించారు. తమ ఇళ్ల వద్దకు వచ్చి ఇలాంటి పనులు చేయడం ఏంటని ప్రశ్నించారు. దీంతో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం జరిగింది. కోపోద్రిక్తులైన కాలనీ వాసులు వారిద్దరిపై దాడి చేశారు. విచక్షణా రహితంగా పెద్దపెద్ద కర్రలు, రాళ్లతో దాడి చేశారు. అజయ్ చొక్కా చింపేసి మరీ తీవ్రంగా గాయపరిచారు. బాధితుడు తీవ్రగాయాలతో కిందపడిపోయినా వదలకుండా ఇష్టానుసారంగా కొట్టారు. దీంతో అజయ్ తీవ్రంగా గాయపడ్డారు. దాడిలో మోహన్ రెడ్డికి సైతం తీవ్రగాయాలు అయ్యాయి.మొత్తం ఘర్షణకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు బాధితులను ఆస్పత్రికి తరలించారు. అయితే తల, ఇతర శరీర భాగాలు తీవ్రంగా దెబ్బతినడంతో అజయ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. మరో బాధితుడు మోహన్ రెడ్డి సైతం చికిత్సపొందుతున్నాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా విచారణ చేపట్టారు. పలువురు కాలనీ వాసులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం పాటుపడుదాం.. యువతకు ఎన్టీఆర్ పిలుపు



**హైదరాబాద్-నవభూమి:** డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తెలం గాణ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఇందులో భాగంగానే డ్రగ్స్ మహమ్మారిపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఈ కార్యక్రమంలో ఇప్పటికే చిరంజీవి సహా పలువురు స్టార్ నటులు భాగస్వామ్యం అయిన విషయం తెలిసిందే. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ సైతం తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి యువత సహకరించాలని పిలుపునిచ్చారు. 'మన దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది. కానీ కొంతమంది తాత్కాలిక ఆనందం కోసమో, క్షణికమైన ఒత్తిడి నుంచి బయటపడేందుకో, లేదంటే స్నేహితుల ప్రభావం వల్లనో, స్టైల్ కోసమే మాదక ద్రవ్యాలకు ఆకర్షితులవుతుండడం చాలా బాధాకరం. జీవితం చాలా విలువైనది. రండి.. నాతో చేతులు కలపండి. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా కృషి చేస్తున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంతో భాగస్వాములు అవ్వండి. రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నా, కొనుగోలు చేస్తున్నా, వినియోగిస్తున్నా.. వెంటనే యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సమాచారం ఇవ్వండి' అని ఎన్టీఆర్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత తెలంగాణకై యాంటీ నార్కోటిక్ టీమ్‌కు సహకరిస్తూ తనవంతు బాధ్యతగా ఎన్టీఆర్ ఈ వీడియోను విడుదల చేశారు.

## చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలిసేది



హైదరాబాద్, సెప్టెంబర్ 25: "ఓటమి కూడా మనకు మంచిదే.. గాడిద ఉంటేనే గుర్రం విలువ తెలుస్తుంది.. చిట్టినాయుడు ఉంటేనే కదా కేసీఆర్ విలువ తెలుస్తుంది... ఆడ బిడ్డలతో పెట్టుకుంటే రేవంత్ రెడ్డి లగ్గం పక్కా చేస్తారు" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నాడు తెలంగాణభవనలో వరంగల్ వెస్ట్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
"ప్రస్తుతం మనం సంధికాలంలో ఉన్నాం. ప్రతిపక్ష పాత్ర మనకు కొత్త. ఒక్క జిల్లా కమిటీలో మనం అనుకుంటే 8 వందల మందికి పదవులు ఇచ్చుకోవచ్చు. డీఎంకే పార్టీ 76 ఏళ్లుగా తమిళనాడులో రాజకీయాలు శాసిస్తోంది. 24 ఏళ్ల పార్టీ మనది. ఇంకా వందేళ్లు ఉండాలంటే మనం మరింత ధృడంగా తయారు కావాలి. వచ్చే మన ప్రభుత్వంలో వినయ్ భాస్కర్ మంత్రి అవుతారు. ప్రజలకు అందుబాటులో ఉండే వినయ్ భాస్కర్ ఓడిపోవటం నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. మనం చేసింది చెప్పుకోలేదు. కానీ వాళ్లు చేయని దానికి క్రెడిట్ తీసుకుంటున్నారు. దేశంలో అత్యధికంగా జీతాలు ఇచ్చినప్పటికీ ఉద్యోగులు మనకు దూరమయ్యారు" అని అన్నారు.
బరాబర్ ఉపఎన్నిక వస్తది..అసలు ముఖ్యమంత్రిని అవుతానని రేవంత్ రెడ్డి కూడా అనుకోలేదని... ఈ విషయాన్ని ఆయన దోస్తులే తనకు చెప్పారన్నారు. లంక బిందెలు ఉంటాయనుకున్నా అని అన్నాడని... లంక బిందెల కోసం దొంగలు కదా వెతికేది అని కామెంట్స్ చేశారు. కొంతమంది పార్టీ నుంచి పోతే పోనివ్వాలని.. కుండ పగిలినా సరే కుక్క బుద్ది తెలుస్తుందన్నారు. పెద్ద పెద్ద నాయకులు మంచి మంచి పదవులు తీసుకొని పార్టీని వదిలి వెళ్లారన్నారు. "మన వాళ్ల ఇళ్ల చుట్టు తిరిగి సిగ్గు లేకుండా కండువాలు కప్పి చేర్చుకున్నది ముఖ్యమంత్రి కాదా. మన ఎమ్మెల్యేలే కొట్టుకున్నారని శ్రీధర్ బాబు మాట్లాడుతున్నాడు. ఇజ్జత్, మానం ఉన్నోడు అట్ల మాట్లాడుతాడా? గాంధీ మా ఎమ్మెల్యే అయితే ఆయనకు కండువా కప్పిన దౌర్భాగ్యుడు ఎవరు? మీ ముఖ్యమంత్రి కాదా? స్టేషన్ ఘన్‌పూర్‌లో బరాబర్ ఉపఎన్నిక వస్తది. తప్పకుండా మనమే గెలుస్తాం. చిట్టి నాయుడు, వాళ్ల అన్నదమ్ములు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. నీ బావమరిది కంపెనీకి 2 కోట్లు లాభం ఉంటే రూ.1,137 కోట్ల పనులు ఎలా ఇచ్చావ్? " అని ప్రశ్నించారు. 9 నెలలుగా రేవంత్ రెడ్డికి రక్షణకవచంలాగా బీజేపీ ఉందని ఆరోపించారు. గుజరాత్ మోడల్ ఫేక్ అని రాహుల్ గాంధీ అంటే గుజరాత్ మోడల్ బెస్ట్ అని రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. హైడ్రా అనే హైడ్రామా వరంగల్‌లో కూడా మొదలైతది అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

# చైనాకు షాక్..ఇవ్వనున్న భారత్

**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్ అన్ని రంగాల్లో రోజురోజుకు బలపడుతోంది. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచే ప్రయత్నాలు చేస్తోంది. త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్ ఎకానమీగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. యువ శక్తి ఎక్కువగా ఉన్న భారత్ అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా తాజాగా ఆసియా పవర్ ఇండెక్స్ రీజినల్ పవర్స్‌లో భారత్ సత్తా చాటింది. జపాన్‌ను వెనక్కి నెట్టి భారత్ మూడో స్థానంలో నిలిచింది. ఆసియా పవర్ ఇండెక్స్‌లో భారత్ అత్యంత శక్తివంతమైన మూడో దేశంగా అవతరించింది. మొదటి స్థానంలో అమెరికా ఉండగా.. రెండో స్థానంలో చైనా ఉంది. జపాన్ మూడో స్థానంలో ఉండగా తాజాగా ఆ స్థానాన్ని భారత్ కైవసం చేసుకుంది. రానున్న రోజుల్లో చైనాను వెనక్కి నెట్టి భారత్ రెండో స్థానానికి చేరుకునే అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ వ్యాప్తంగా భారత్ తన శక్తి, సామర్థ్యాలను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఆర్థిక పునరుద్ధరణ, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం వంటి అంశాలు భారత శక్తిని మరింత పెంచుతున్నాయి. ప్రపంచంలో అన్ని దేశాలతో మైత్రి కొనసాగిస్తూ ముందుకెళ్తుండటంతో ప్రపంచ వ్యాప్తంగా భారత ఖ్యాతి మరింత పెరుగుతోంది. ఏ దేశానికి లేనట్లు భారత్ ఓ వైపు రష్యాతో, మరోవైపు ఉక్రెయిన్తో స్నేహం చేయగలుగుతోంది. ఈ అంశాలతో పాటు బలమైన ఆర్థిక వృద్ధి, యువత, ప్రాంతీయ భద్రతా విషయాల పరంగా భారత్ ఆసియా పవర్ ఇండెక్స్?లో మూడో స్థానానికి చేరుకోగలిగింది.
ఆసియా పవర్ ఇండెక్స్?లో అమెరికా, చైనా మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. 2018లో లోవీ ఇన్?స్టిట్యూట్ ప్రారంభించిన ఆసియా పవర్ ఇండెక్స్.. ఆసియా- పసిఫిక్ ప్రాంతంలో పవర్ డైనమిక్స్ రేటింగ్స్ ఇస్తోంది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో 27 దేశాలను అంచనా వేసి రేటింగ్స్ రూపొందిస్తోంది. కరోనా కారణంగా అమెరికా, చైనా, యూరోపియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలు కొంతమేర దెబ్బతిన్న సమయంలోనే భారత ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా ఉండంతో పవర్ ఇండెక్స్ రేటింగ్స్ సాధించగలిగింది. ప్రస్తుతం ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ చొరవ తీసుకోవల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో అమెరికా పెద్దన్న పాత్ర పోషిస్తే.. ప్రస్తుతం భారత్ ఆ పాత్రను పోషించే స్థాయికి చేరుకుంటోంది.ప్రస్తుతం భారత్ జపాన్ దాటేసిన తరుణంలో తరువాత చైనాతో పోటీపడనుంది. తయారీ రంగంలో మెరుగ్గా ఉండటంతో చైనా ఆర్థి వృద్ధి మెరుగ్గా ఉంది. సాంకేతికతను వినియోగించడంలోనూ ముందు వరుసలో ఉంది. తాజాగా భారత్ సైతం సాంకేతికత వినియోగంలో ముందుండే ప్రయత్నం చేస్తోంది. ఆర్థిక వృద్ధి మెరుగుపర్చుకునేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలో రానున్న రోజుల్లో చైనాను దాటినా ఆశ్చర్యపోవల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు.

## సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు

**(1వపేజీ తరువాయి)**సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర. నాతో పాటు ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేశారు. వరద నీటిలో బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశాం.
బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొక్లెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులను ఫైర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు.ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం. నష్టపోయిన పంటలకు సాయం అందిస్తున్నాం. ఇళ్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం" అని చంద్రబాబు తెలిపారు.

## లడ్డూ కల్తీ ఆరోపణలపై జగన్ సంచలన నిర్ణయం

**(1వపేజీ తరువాయి)**పిలుపునిచ్చారు.ఏపీలో తిరుమల లడ్డూ కల్తీ అంశం రాజకీయ దుమారాన్ని రేపుతోంది. నాటి వైసీపీ పాలకుల కారణంగానే లడ్డూ కల్తీ జరిగిందని కూటమి సర్కార్ ఆరోపిస్తోంది. ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని సైతం నిర్వహించింది. ఈ ఘటనపై విచారణకు సిట్‌ను సైతం ఏర్పాటు చేసింది చంద్రబాబు సర్కార్. అయితే.. ఇదంతా చంద్రబాబు కుట్ర అని వైసీపీ ఆరోపిస్తోంది. రాజకీయాల కోసం జరగని దాన్ని జరిగినట్లుగా చంద్రబాబు అబద్ధలు చెబుతున్నాడంటూ వైసీపీ నేతలు ఫైర్ అవుతున్నారు. సోషల్ మీడియాలోనూ తిరుమల లడ్డూ అంశంపై యుద్ధమే జరుగుతోంది.

## జలదిగ్భందంలో ఏడుపాయల ఆలయం.. గర్భగుడిలోకి చేరిన వరద నీరు

**మెదక్-నవభూమి:** మెదక్ జిల్లా ఏడుపాయలలో ఉన్న వన దుర్గామాత ఆలయం రెండో రోజూ జలదిగ్భందంలో చిక్కుకుపోయింది. సింగూరు ప్రాజెక్టు నుంచి నీరు వదలడంతో గర్భ గుడిలోకి వరద చేరింది. ఆలయం ఎదుట మంజీరా ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతున్నాయి. ఈ నెలలో కురిసిన భారీ వర్షాలతో 12 రోజుల పాటు ఏడుపాయల ఆలయం మూతపడింది.మరో వైపు సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తడంతో ఒక గేటును ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 10,431 క్యూసె క్కులు, ఔట్ ఫ్లో 11,461 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 29.91 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 29.76 టీఎంసీలుగా ఉంది.

## వైసీపీకి మాజీ ఎమ్మెల్యే రెహ్మాన్ రాజీనామా

**(1వపేజీ తరువాయి)**స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైసీపీ బొత్స సత్యనారాయణను ప్రకటించింది. టీడీపీ కూటమి నుంచి ఎవరూ పోటీ చేయకపోవడంతో ఆయన ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయనగరం జిల్లాకు చెందిన వ్యక్తికి విశాఖపట్టణం నుంచి ఎమ్మెల్సీ ఇవ్వడంపై పార్టీలో కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయినప్పటికీ వైసీపీ అధ్యక్షులు జగన్ బొత్సకు ప్రాధాన్యత ఇచ్చారు. తాజాగా బొత్స సత్యనారాయణ సోదరుడు లక్ష్మణరావు వైసీపీని వీడాలని నిర్ణయించుకోవడం ఉత్తరాంధ్రా రాజకీయాల్లో సంచలనంగా మారింది. బొత్స కుటుంబానికి ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. మొదటి నుంచి కుటుంబం మొత్తం ఒకే మాట మీద ఉంటుంది. బొత్స సత్యనారాయణ ఏది చెబితే అదే ఫైనల్. దీనిలో భాగంగా కుటుంబసభ్యులందరికీ రాజకీయ, వ్యాపార అవకాశాలు ఇప్పించడంలో బొత్స సత్యనారాయణ ముందు వరుసలో ఉండేవారు. అయినప్పటికీ లక్ష్మణరావు జనసేనలో చేరాలని నిర్ణయం తీసుకోవడం రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## మాగుంట పార్వతమ్మ కన్నుమూత

**(1వపేజీ తరువాయి)**దేవి బాలికల పాఠశాల నుండి పాఠశాల విద్యను అభ్యసించింది. ఇక, 19 ఫిబ్రవరి 1967న మాగుంట సుబ్బరామ రెడ్డితో పార్వతమ్మ వివాహం జరిగింది.. 1996 భారత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఒంగోలు నుండి పోటీ చేసి గెలిచి 11వ లోక్‌సభకు ఎంపీగా ఎన్నికయ్యారు.. మాగుంట పార్వతమ్మ 2004లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కావలి శాసనసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.. అయితే, 2012లో జరిగిన ఒంగోలు శాసనసభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి ఓడిపోయారు..

## రథం కాల్చిన నిందితుడి అరెస్ట్

**(1వపేజీ తరువాయి)**చేరుకున్న జిల్లా ఎస్పీ జగదీష్ అండ్ టీం దర్యాప్తు ముమ్మరం చేశారు. దర్యాప్తులో పలు కీలక అంశాలు గుర్తించారు. హనకనహళ్ గ్రామంలో శ్రీరాముల వారి రథాన్ని 2022లో ఎర్రస్వామి రెడ్డి బ్రదర్స్ సొంత డబ్బులు 20 లక్షలు ఖర్చు పెట్టి తయారు చేయించారు. ఇదే గ్రామస్తుల మధ్య విభేదాలకు కారణమైంది. ఆ విభేదాలతోనే రథానికి నిప్పు పెట్టారు.రాయదుర్గం సీఐ వెంకటరమణ ఎస్ఐ నాగ మధు ఆధ్వర్యంలో కేసు విచారించి వైసిపి కార్యకర్త బొడిమల్ల ఈశ్వర రెడ్డిని అరెస్టు చేశారు. బొడిమల్ల ఈశ్వర రెడ్డిని పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తే సహాయం చేసిన వారి వివరాలు తెలుస్తాయని అంటున్నారు. ఆ వ్యక్తిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించారు.

## చట్టసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు


**(1వపేజీ తరువాయి)**విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "వివిధ పద్ధతుల్లో ఉద్యమం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదు. బీసీల తరఫున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బీసీల గురించి ఆలోచించే ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ప్రజా ఉద్యమం, బీసీ ఉద్యమమే నా కార్యాచరణ. రాజ్యాధికారంలో వాటాతో పాటు చట్టసభల్లో 50 శాతం సీట్లు ఇవ్వాలి. అసెంబ్లీ ఎన్నికల్లో 21 సీట్లు ఇచ్చారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలి. బీసీల కోసం చాలా త్యాగాలు చేయాల్సివస్తుంది. గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేయాలని కోరుతున్నాం. అన్ని పార్టీల వారు ఈ ఉద్యమంలోకి రావాలి. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే నా జీవిత లక్ష్యం. దీనికోసం ప్రతి బీసీ బిడ్డా పోరాడాలి" అని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.
మరోవైపు ఆర్.కృష్ణయ్యను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. బీసీలకు న్యాయం జరగాలని.. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కృష్ణయ్యను ఆయన ఆహ్వానించారు.

### పరారీలో యూట్యూబర్ హర్షసాయి

**(1వపేజీ తరువాయి)**చేశాడని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై అత్యాచారం చేశాడని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు అతడిపై 376, 354 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అలాగే హర్షసాయి నుంచి తనకు ప్రాణహాని ఉందంటూ బాధితురాలు చెబుతోంది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in





## సీఎం సిద్ధరామయ్యకు పెరుగుతున్న కష్టాలు..

**న్యూఢిల్లీ- నవభూమి:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కష్టాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. సుప్రీంకోర్టు అనంతరం బెంగళూరు ప్రత్యేక కోర్టు సైతం విచారణకు ఆదేశించింది. ముడా కేసులో సీఎంపై విచారణకు కర్ణాటక లోకాయుక్త ఆదేశించింది. సామాజిక కార్యకర్త అయిన పిటిషన్ స్నేహమయి కృష్ణ ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో ప్రైవేటు పిటిషన్ వేశారు. ఆశ్రయించారు. దాంతో కోర్టు విచారణకు ఆదేశించింది. లోకాయుక్త ముడా కుంభకోణంపై విచారణ జరిపి మూడునెలల్లో నివేదిక సమర్పించనున్నారు. పిటిషన్ కృష్ణ తరఫున న్యాయవాది లక్ష్మీ అయ్యంగార్ విలేకరులతో మాట్లాడుతూ కోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. లోకాయుక్త విచారణ మొదలయ్యే వరకు వేచి ఉండాలన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేసి విచారణ ప్రారంభిస్తారేమో వేచి చూడాలన్నారు. విచారణ నిష్పక్షికంగా జరుపకోపేతే కేసు విచారణను బదిలీ చేయాలని కోర్టును ఆశ్రయిస్తామన్నారు. మరో న్యాయవాది మాట్లాడుతూ కోర్టు ఆదేశం మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. మైసూర్ లోకాయుక్త పరిధిలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుగుతుందన్నారు. లోకాయుక్త పారదర్శకంగా దర్యాప్తు చేసేందుకు సీఎం రాజీనామా చేయాలన్నారు. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతికి 14 స్థలాలను చట్టవిరుద్ధంగా ముడా కేటాయించిందని ఆరోపణలున్నాయి. తనపై విచారణకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ సిద్ధరామయ్య హైకోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు తోసిపుచ్చింది. దాంతో ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టును పిటిషనర్ స్నేహమయి కృష్ణ ఆశ్రయించగా.. ఈ మేరకు న్యాయమూర్తి విచారణకు ఆదేశించారు.

## బ్యాంకులో మహిళా ఉద్యోగిని మృతి..

### పని ఒత్తిడికి బీజేపీ విధానాలే కారణమన్న అఖిలేష్



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రైవేట్ బ్యాంకులో పని చేసే మహిళా ఉద్యోగిని విధులు నిర్వహిస్తూ కుప్పకూలి మరణించింది. ఆమె గుండెపోటుతో చనిపోయినట్లు అనుమానిస్తున్నారు. అయితే అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. వజీర్ గంజ్ ప్రాంతంలో నివసించే 45 ఏళ్ల సదాఫ్ ఫాతిమా లక్నోలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ విభూతి ఖండ్ శాఖలో పని చేస్తున్నది. మధ్యాహ్నం భోజనం చేసేందుకు వెళ్లిన ఆమె ఒక్కసారిగా స్పృహతప్పి నేలపై కుప్పకూలి మరణించింది. పని ఒత్తిడి కారణంగా గుండెపోటు వల్ల ఆమె మరణించినట్లు బ్యాంకు సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు. ఫాతిమా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం పోలీసులు తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అఖిలేష్ యాదవ్ ఈ సంఘటనపై స్పందించారు. బ్యాంకు ఉద్యోగిని మరణంపై ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక ఒత్తిడికి ఇది నిదర్శనమని విమర్శించారు. బీజేపీ విఫల ఆర్థిక విధానాలు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల్లో పని ఒత్తిడికి కారణమని ఎక్స్ పోస్ట్‌లో ఆరోపించారు. ఇలాంటి ఆకస్మిక మరణాలకు బీజేపీ ప్రభుత్వం ఎంత బాధ్యత వహిస్తుందో, ప్రజలను మానసికంగా కుంగ దీసే బీజేపీ నేతల ప్రకటనలకూ అంతే బాధ్యత అని పరోక్షంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై మండిపడ్డారు.

### బద్లాపూర్ నిందితుడి ఎన్‌కౌంటర్‌పై

# హైకోర్టు అనుమానం



**న్యూఢిల్లీ- నవభూమి:** స్కూల్ బాలికలపై లైంగిక వేధింపుల కేసు నిందితుడి ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు అనుమానం వ్యక్తం చేసింది. అతడి మరణాన్ని ఎన్‌కౌంటర్‌గా భావించలేమని పేర్కొంది. పోలీసుల వాదన అంగీకరించడం చాలా కష్టమని వ్యాఖ్యానించింది. మహారాష్ట్రలోని బద్లాపూర్‌లో ఒక స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్న 24 ఏళ్ల అక్షయ్ షిండే ఇద్దరు బాలికలను టాయిలెట్‌లో లైంగికంగా వేధించాడు. అతడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు సోమవారం తలోజా జైలు నుంచి బద్లాపూర్‌కు తీసుకెళ్తుండగా పోలీస్ అధికారి నుంచి పిస్టల్ లాక్కొని కాల్పులు జరిపినట్లు పోలీసులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అక్షయ్ షిండే మరణించి నట్లు పోలీసులు తెలిపారు. కాగా, తన కుమారుడ్ని బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపారని అక్షయ్ షిండే తండ్రి ఆరోపించాడు. ఆ పోలీసులపై కేసు నమోదు చేయాలని, ప్రత్యేక దర్యాప్తు బృందంతో దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశాడు. ఈ మేరకు బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. న్యాయమూర్తులు రేవతి మోహితే దేరే, పృథ్వీరాజ్ చవాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం దీనిపై విచారణ జరిపింది. అక్షయ్ షిండే కస్టడీ మృతిపై పోలీసులను నిలదీసింది. మరోవైపు నిందితుడి కాళ్లు లేదా చేతులపై కాకుండా నేరుగా తలపై ఎందుకు కాల్చారు? అని పోలీసులను కోర్టు ప్రశ్నించింది. 'నిందితుడు వీక్‌గా ఉన్నాడు. అతడ్ని మీరు (పోలీసులు) అధిగమించలేరని ఎలా నమ్ముతాం? శిక్షణ పొందితే తప్ప సామాన్యుడు పిస్టల్ లాక్ తీసి కాల్చలేడు. మూడు బుల్లెట్లు ఫైర్ చేస్తే ఒక బుల్లెట్ వల్ల పోలీస్‌కు గాయమైందని అంటున్నారు. మిగతా రెండు బుల్లెట్లు ఏవి? పోలీస్ వాదన అంగీకరించలేం. దీనిని ఎన్‌కౌంటర్‌గా భావించలేం' అని ధర్మాసనం పేర్కొంది. అక్కడ సీసీ కెమెరాలు ఉన్నాయా? అని ప్రశ్నించింది. దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగకపోతే తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని కోర్టు హెచ్చరించింది. ఈ కేసు విచారణను అక్టోబర్ 3కు వాయిదా వేసింది.

## నటి జత్వానీ కేసు.. ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీకి ఊరట




**న్యూఢిల్లీ- నవభూమి:** నటి కాదంబరీ జెత్వానీ కేసులో ఐపీఎస్ అధికారి విశాల్ గున్నీ కి హై కోర్టు లో ఊరట లభించింది. అక్టోబర్ 1 వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. కేసు తదుపరి విచారణను అక్టోబర్ 1వ తేదీకి వాయిదా వేసింది. కాగా దర్యాప్తు పేరుతో తనను వేధించారని నటి జెత్వానీ.. ఐపీఎస్ గున్నీతో పాటు మరో ఇద్దరు పోలీస్ ఉన్నతాధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటాపై ఫిర్యాదు చేసింది. దాంతో వారు విచారణ ఎదుర్కొంటున్నారు.

## తిరుపతి లడ్డూ వివాదం.. పూరి ప్రసాదంపై ఒడిశా సర్కారు కీలక నిర్ణయం..!

**తిరుమల - నవభూమి:** తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారంటూ వివాదం తలెత్తిన ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. పూరీ జగన్నాథుడికి నైవేద్యంగా సమర్పించే పదార్థాల్లో వినియోగించే నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయించింది. ఈ మేరకు పూరీ జిల్లా కలెక్టర్ సిద్దార్థ శంకర్ స్వైన్ బుధ వారం ఒక ప్రకటన చేశారు. 12వ శతాబ్దం నుంచి జగన్నాథుడికి వివిధ రూపాల్లో ప్రసాదాలు సమర్పిస్తున్నామని తెలిపారు. అయితే ఏ నాడు విమర్శలు అయితే రాలేదని పేర్కొన్నారు. జగన్నాథుడి ప్రసాదం తయారీలో ఒడిశా మిల్క్ ఫెడరేషన్ సంస్థ తయారు చేసిన నెయ్యినే వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. కేవలం సందేహాన్ని నివృత్తి చేసుకునేందుకే ఈ నెయ్యి నాణ్యతను పరీక్షించాలని నిర్ణయిం చినట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గతంలో గుడి ఆవరణలో దీపాలు వెలిగించేందుకు కల్తీ నెయ్యి వినియోగించినట్లు గుర్తించామని జగ న్నాథ స్వామి దేవాలయంలో విధులు నిర్వహి స్తున్న జగన్నాథ స్వైన్ మహాపాత్ర ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## మధ్యాహ్నం 3 గంటల వరకూ 46 శాతం పోలింగ్..



అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్.. సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగనుంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటల వకూ 46.12 శాతం మేర పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. అత్యధికంగా రియాసి (%=ఘుంఅ%) జిల్లాలో 63.91 శాతం పోలింగ్ నమోదుకాగా.. అత్యల్పంగా శ్రీనగర్‌లో 22.62 శాతం ఓటింగ్ నదైనట్లు తెలిపింది. పూంచ్‌లో 61.45 శాతం, రాజౌరిలో 58.95 శాతం, బుద్గాంలో 49.44 శాతం, గందర్బల్‌లో 61.45 శాతం మేర పోలింగ్ నమోదైనట్లు వెల్లడించింది. రెండో విడతలో భాగంగా పీర్‌పంజాల్ పర్వతశ్రేణికి ఇరువైపులా ఉన్న శ్రీనగర్, బుద్గాం, రాజౌరి, పూంచ్, గందర్బల్, రియాసి జిల్లాల్లోని 26 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తున్నారు. మొత్తం 239 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వారి భవితవ్యాన్ని 25.78 లక్షల మంది ఓటర్లు ఈవీఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. రెండో విడత ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం 3,502 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. పారదర్శకత కోసం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నారు.

మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా, బీజేపీ జమ్ముకశ్మీర్ చీఫ్ రవీందర్ రైనా, పీసీసీ చీఫ్ తారిఖ్ హమీద్ కర్రా తదితర నేతలు ఈ విడతలో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఈ నెల 18న 24 నియోజకవర్గాల్లో జరిగిన తొలిదశ పోలింగ్‌లో 61.38 శాతం ఓటింగ్ నమోదైంది. అక్టోబర్ 1న మిగిలిన 40 స్థానాలకు తుది విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు.

## సాగుచట్టాలపై వ్యాఖ్యలు వివాదం.. క్షమాపణలు కోరిన కంగనా రనౌత్



**న్యూఢిల్లీ- నవభూమి:** బాలీవుడ్ క్వీన్‌గా పేరొందిన మండి లోక్‌సభ నియోజకవర్గ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ నిత్యం ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తుంటారు. తాజాగా మరోసారి ఆమె హెడ్‌లైన్స్‌లోకి ఎక్కారు. రైతుల పోరాటంతో రద్దయిన మూడు వ్యవసాయ చట్టాలనుమళ్లీ తీసుకురావాలంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తన సొంత నియోజకవర్గం మండిలో మంగళవారం కంగన పర్యటించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. 'నా ప్రకటన వివాదాస్పదం అవుతుందని నాకు తెలుసు. అయినా మూడు వ్యవసాయ చట్టాలను మళ్లీ తీసుకురావాలి. వీటి కోసం రైతులే డిమాండ్ చేయాలి.' అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ మూడు చట్టాలు రైతులకు ఎంతగానో మేలు చేస్తాయని, కానీ కొన్ని రాష్ట్రాల్లో రైతు సంఘాల ఆందోళనల వల్ల ప్రభుత్వం రద్దు చేయాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. రైతుల మేలు కోసమే ఈ చట్టాలను మళ్లీ తీసుకురావాలని కోరుకుంటున్నానని కంగనా పేర్కొన్నారు. కంగన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే కంగన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకున్నారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే అని తెలిపారు. ఇందులో పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే. ఇందులో పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. నా అభిప్రాయాలు, మాటలతో ఎవరినైనా ఇబ్బంది పెట్టి ఉంటే అందుకు నన్ను క్షమించండి. నేను నా మాటలను వెనక్కి తీసుకుంటున్నాను' అని కంగన వీడియో విడుదల చేశారు.

## ఢిల్లీలో కృత్రిమ వర్షాలు.. ఎప్పుడు..? ఎందుకంటే..?



**న్యూఢిల్లీ- నవభూమి:** నవంబర్ వచ్చిందంటే చాలు ఢిల్లీ వాసులకు దడే. రాజధాని ప్రాంతంలో ఏటా అక్టోబర్ చివరి నుంచే వాయు కాలుష్యం గరిష్ఠ స్థాయికి చేరుతుంటుంది. పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా రైతులు పంటల వ్యర్థాలు తగలబెట్ట డానికి తోడు, చలికాలం కావడంతో దట్టమైన పొగ మంచు కారణంగా ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణిస్తుంది. దీన్ని కట్టడి చేసేందుకు ఆప్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుం టుంటుంది. ఈసారి కూడా వాయు కాలుష్యాన్ని ఎదు ర్కొనేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగానే నగరంలో కృత్రిమ వర్షం కురిపించేందుకు సిద్ధమైంది. కాలుష్యం గరిష్ఠ స్థాయికి చేరుకునే అవకాశం ఉన్న నవంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు రాజధాని ప్రాంతంలో కృత్రిమ వర్షం కురిపించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ బుధవారం తెలిపారు. ఈ మేరకు కృత్రిమ వర్షాలు కురిపించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కేంద్ర పర్యావరణ మంత్రికి లేఖ రాసినట్లు చెప్పారు. చలికాలంలో వాయు కాలుష్యాన్ని ఎదుర్కోడానికి 21 పాయింట్ల కార్యాచరణ ప్రణాళికను మంత్రి విడుదల చేశారు. 2016 %-% 2023 మధ్య రాజధాని ప్రాంతంలో వాయు కాలుష్యం 34.6 శాతం తగ్గిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో నగరంలో రెండు కోట్ల చెట్లను నాటామని, దీని ద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించగలిగామని వివరించారు. డ్రోన్ల ద్వారా కాలుష్య హాట్‌స్పాట్ ప్రాంతాలను రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తామని మంత్రి తెలిపారు.

కృత్రిమ వర్షం అంటే..?..కృత్రిమ వర్షాన్ని క్లౌడ్ సీడింగ్ అని కూడా అంటారు. ఈ విధానంతో వెదర్‌లో మార్పును తీసుకువస్తారు. గాలిలో నీటి బిందువులు ఏర్పడేలా ఈ ప్రక్రియను కొనసాగిస్తారు. సిల్వర్ ఐయోడైడ్, పొటాషియం ఐయోడైడ్ లాంటి పదార్థాలను గాలిలోకి వదులుతారు. దీని కోసం విమానాన్ని కానీ హెలికాప్టర్‌ను కానీ వాడే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రక్రియ సక్సెస్ కావాలంటే, ఆ పరీక్ష సమయంలో వాతావరణంలో తేమ చాలా అవసరం అవుతుంది. గాలి కూడా అనుకూలంగా ఉంటేనే ఈ ప్రయోగం సక్సెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కృత్రిమ వర్షం వల్ల గాలిలో ఉన్న దుమ్ము, ధూళి సెటిల్ అవుతుంది. నీటితో ఆ డస్ట్ కొట్టుకుపోయి.. పర్యావరణం క్లీన్ అవుతుంది.

## ఒడిశా ఘటనపై మాజీ ఆర్మీ చీఫ్, సీబీఐ మాజీ డైరెక్టర్ మధ్య భిన్నాభిప్రాయాలు

**న్యూఢిల్లీ- నవభూమి:** ఒడిశారాజధాని భువనేశ్వర్‌లో ఆగస్టు 15వ తేదీన ఓ ఆర్మీ ఆఫీసర్ గర్ల్‌ఫ్రెండ్‌తో స్థానిక పోలీసులు అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అంశంలో మాజీ ఆర్మీ చీఫ్ వీకే సింగ్, సీబీఐ మాజీ డైరెక్టర్ ఎం నాగేశ్వర్ రావు మధ్య వాగ్వాదం జరుగుతోంది. ఆర్మీ ఆఫీసర్ ప్రియురాలి పట్ల ఒడిశా పోలీసుల ప్రవర్తన సరిగా లేదని జనరల్ వీకే సింగ్ తన సోషల్ మీడియా పోస్టులో ఆరోపించారు. పోలీసు ఆఫీసర్ల పట్ల తక్షణమే చర్యలు తీసుకోవాలని, అక్కడ జరిగిన ఘటన సిగ్గు చేటు అని ఆయన పేర్కొన్నారు. మాజీ ఆర్మీ ఆఫీసర్ కూతురు ఏమంటుందో వినాలని, భరత్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటన సిగ్గు చేటు అని, పోలీసు దుస్తుల్లో ఉన్న క్రిమినల్స్‌పై ఒడిశా సీఎం చర్యలు తీసుకోవాలని వీకే సింగ్ తన పోస్టులో కోరారు.

### బీజేపీ సర్కారుపై హర్యానా రైతులకు

## నమ్మకం పోయింది : జైరామ్ రమేష్



**న్యూఢిల్లీ- నవభూమి:** త్వరలో హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమం లో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. బీజేపీ సర్కారుపై హర్యానా ప్రజలు నమ్మకం కోల్పోయారని ఆరోపించింది. మూడు వ్యవసాయ సాగుచట్టాల రద్దు తర్వాత కేంద్రం ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించింది. రైతుల జీవనంపై బీజేపీకి ఉన్న విజన్ ఏమిటో వివరించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

'2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయాయి..? వారి డిమాండ్లు తీరుస్తామని ఎక్కడికి వెళ్లారు..? మోదీ సర్కారుపై హర్యానా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారు' అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరామ్ రమేశ్ విమర్శించారు. రైతులకు బీజేపీ ద్రోహం చేసిందని, వారి గళాన్ని వినిపించేందుకు రైతులు మరోసారి వీధుల్లోకి రావాల్సివచ్చిందని అన్నారు. గళం విప్పిన రైతులపై లాఠీచార్జ్ చేశారని విమర్శించారు.

రైతులపై బాష్ప వాయువులు ప్రయోగించారని మండిపడ్డారు. రైతుల సమస్యలను బీజేపీ ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వారి గౌరవప్రదమైన జీవనం, అభివృద్ధిపై బీజేపీకి ఉన్న విజన్ ఏమిటని నిలదీశారు. కాంగ్రెస్ కనీస మద్దతు ధరపై చట్టపరమైన హామీ ఇస్తుందన్నారు. రుణ మాఫీతోపాటు 30 రోజుల్లోగా పంట బీమా చెల్లిస్తుందని వెల్లడించారు.

## ఓ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోల్చడం సరికాదు..

తిరుమల కర్నాటక హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీశానంద ఇటీవల ఓ కేసు విషయంలో చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు(%ాబజూతీవఎవ జశీబతీ%) తప్పుపట్టింది. బెంగుళూరులోని ముస్లిం మెజారిటీ ప్రాంతాన్ని పాకిస్థాన్ పేరుతో పోల్చుతూ జస్టిస్ శ్రీశానంద వ్యాఖ్యలు చేశారు. ఓ మహిళా లాయర్‌పై కూడా ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీన్నీ సుమోటో కేసుగా సుప్రీంకోర్టు స్వీకరించింది. ఆ కేసులో ఇవాళ అయిదుగురు సభ్యుల ధర్మాసనం విచారణ చేపట్టింది. జస్టిస్ శ్రీశానంద క్షమాపణలు చెప్పిన నేపథ్యంలో కేసును మూసివేస్తున్నట్లు సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు. కానీ భారత భూభాగంలోని ఓ ప్రాంతాన్ని.. పాకిస్థాన్ పేరుతో పిలవడాన్ని మాత్రం సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయి, సూర్య కాంత్, హృషికేశ్ రాయ్ ఉన్నారు. కేసు తీర్పు సమయంలో జడ్జీలు, లాయర్లు వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేసే అంశంలో అప్రమత్తంగా ఉండాలని సుప్రీం ధర్మాసనం తెలిపింది.

## ఓటేసిన 102 సంవత్సరాల వృద్ధుడు.. ఆయన ఏమన్నాడంటే..




**రియాసీ-నవభూమి:** జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జోరుగా సాగుతోంది. ఓటర్లు పోలింగ్ కేంద్రాల దగ్గర పెద్ద ఎత్తున బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకుం టున్నారు. ఉదయం ఏడు గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. ఓటు వేసేందుకు యువత, వృద్ధులు భారీ సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటున్నారు. దాంతో ఏ పోలింగ్ కేంద్రంలో చూసినా చేంతాడంత క్యూలు దర్శనమిస్తున్నాయి. రియాసిలోని ఓ పోలింగ్ కేంద్రంలో 102 ఏళ్ల వృద్ధుడు హగీ కరీమ్ దిన్ భట్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటేసిన అనంతరం పోలింగ్ కేంద్రం ఆవరణలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే అభివృద్ధి పనులు బాగా జరుగుతాయని అన్నారు. పిల్లలకు మంచి విద్య లభిస్తుందని చెప్పారు. వ్యాపారాలు మెరుగుపడుతాయన్నారు. కాగా జమ్ముకశ్మీర్‌లోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 18న తొలి విడత పోలింగ్ పూర్తయ్యింది. తొలి విడతలో 24 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఇవాళ రెండో విడత పోలింగ్ జరుగుతోంది. రెండో విడతలో 26 స్థానాలకు నిర్వహిస్తున్నారు. ఇక మిగిలిన 40 స్థానాలకు అక్టోబర్ 1న మూడో విడత పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడిస్తారు.

## దుబాయ్ వెళ్లే విమానంలో పొగలు..

**న్యూఢిల్లీ- నవభూమి:** దుబాయ్ కి వెళ్లే ఎమిరేట్స్ విమానానికి పెను ప్రమాదం తప్పింది. మంగళవారం రాత్రి చెన్నై ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్‌కు ముందు విమానం వెనుక భాగంలో భారీగా పొగలు వ్యాపించాయి. దీంతో అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ సిబ్బంది పొగలను అదుపులోకి తెచ్చారు. ఎమిరేట్స్ EK 547 విమానం మంగళవారం రాత్రి 9:40 గంటల సమయంలో దుబాయ్ వెళ్లేందుకు చెన్నైలోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై సిద్ధంగా ఉంది. టేకాఫ్‌కు ముందు గ్రౌండ్ స్టాఫ్ విమానంలో ఇంధనం నింపారు. అనంతరం పైలట్ విమానం ఇంజిన్‌ను ఆన్ చేయగానే.. విమానం వెనుక భాగం నుంచి భారీ ఎత్తున పొగలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పైలట్ ఇంజిన్ ఆఫ్ చేసి.. అధికారులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన ఫైర్ ఫైటర్స్, ఇంజినీరింగ్ సిబ్బంది పరిస్థితిని క్షణాల్లోనే అదుపులోకి తెచ్చారు.

### పశ్చిమబెంగాల్‌లో అధికార పార్టీ ఎంపీ

## నూరుల్ ఇస్లాం మృతి



**న్యూఢిల్లీ- నవభూమి :** పశ్చిమబెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, లోక్‌సభ సభ్యుడు హాజీ షేక్ నూరుల్ ఇస్లాం కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయస్సు 61 సంవత్సరాలు. కొంతకాలంగా కాలేయ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన.. కొద్దిసేపటి కిందటే తన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. నూరుల్ ఇస్లాం మృతిపట్ల తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జి దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఆయన మృతికి తీవ్ర సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబసభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీలో సీనియర్ నాయకుడిని, ప్రత్యేకించి ఓ మంచి మిత్రుడిని కోల్పోయామని పేర్కొన్నారు. నూరుల్ ఇస్లాం బసీర్హాట్ లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గాన్ని తృణమూల్ కాంగ్రెస్‌కు పెట్టని కోటగా మార్చారు. గతంలో కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉండేది. నూరుల్ ఇస్లాం 2009 ఎన్నికల్లో బసీర్హాట్ నుంచి తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2014, 2019లో తృణమూల్ అభ్యర్థులు ఇద్రిస్ అలీ, నుస్రత్ జహాన్ ఇక్కడి నుంచి విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో జంగీపూర్ నుంచి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయారు. 2016లో హరోవా అసెంబ్లీ స్థానం నుంచి గెలుపొందారు. 2021 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో హర్వార్ నుంచి విజయం సాధించారు. మొన్నటి ఎన్నికల్లో ఆయనను మళ్లీ లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిపారు మమతా బెనర్జీ. 3.30 లక్షలకుపైగా ఓట్ల భారీ మెజారిటీతో విజయఢంకా మోగించారు నూరుల్. భారతీయ జనతా పార్టీకి చెందిన రేఖా పాత్రాను ఆయన ఓడించారు. కాగా నూరుల్ ఇస్లాం మృతిపట్ల మమతా బెనర్జి సహా ఆమె మంత్రివర్గ సహచరులు, తోటి ఎంపీలు, ఎమ్మెల్యేలు సంతాపం తెలిపారు.

## పోలింగ్ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటిన ఓటర్‌లు..

**న్యూఢిల్లీ- నవభూమి:** జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుంది. ఈ క్రమంలో గందేర్‌బల్ నియోజకవర్గం బాగూ రాంపొరాలోని ఓ పోలింగ్ కేంద్రంలో ఓటేసిన తొలి ముగ్గురు ఓటర్లు ఆ పోలింగ్ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ముగ్గురు మూడు మొక్కలు నాటి పర్యావరణ స్ఫూర్తిని చాటారు.



ఏశీత్వర్అఅస్త్ర టతీశీఎ ప్రవతీవ ఎష్ట్రవతీవ ప్రవ అం టుఌఅఅస్త్ర గందేర్‌బల్ అసెంబ్లీ స్థానం నుంచి జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ సీనియర్ నేత ఒమర్ అబ్దుల్లా బరిలో ఉన్నారు. ఆయనతో పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి బషీర్ అహ్మద్ తలపడుతున్నారు. జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతన్నాయి. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఈ నెల 18 తొలి విడత ఎన్నికల పోలింగ్ పూర్తయ్యింది. ఇవాళ (బుధవారం) రెండో విడత పోలింగ్ జరుగుతోంది. అక్టోబర్ 1న మూడో విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. జమ్ముకశ్మీర్‌లోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకుగాను తొలి విడతలో 24 స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో విడతలో 26 స్థానాలకు ఇవాళ పోలింగ్ జరుగుతోంది.



## లంకలో అరుణోదయం

శ్రీలంక కొత్త అధ్యక్షుడుగా మార్క్సిస్టు నాయకుడు అనుర కుమార దిస్సనాయకే సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. శనివారం జరిగిన ఎన్నికల్లో ఈయన నేతృత్వంలోని ఎన్‌పిపి సంకీర్ణానికి సమీప ప్రత్యర్థి సాజిద్ ప్రేమదాసకంటే పన్నెండు లక్షల ఓట్లు అధికంగా వచ్చాయి. లంకలో పేరున్న రాజపక్సేలు, రణసింఘేలు, ప్రేమదాసల మీద జనం విపరీతమైన ఆగ్రహంతో ఉన్నారని అందుకే బయటి ప్రపంచానికి పెద్దగా తెలియని ఈయనకు పట్టంకట్టారని విశ్లేషకులు అంటున్నారు. ఆర్థికసంక్షోభం అంచున ఉన్న దేశాన్ని ప్రస్తుత విధానాలు బాగుచేయలేవని నమ్మిన ప్రజలు, తమ భవిష్యత్తును ఈ యాభైఐదేళ్ళ వామపక్ష నాయకుడి చేతిలో పెట్టారు.

పదేళ్ళక్రితం జనతావిముక్తి పెరుమన (జేవీపీ)కు అధ్యక్షుడై, ఆరేళ్ల క్రితం ఆ పార్టీ నేతృత్వంలో నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) కూటమిని ఏర్పాటు చేసి, అప్పటి అధ్యక్ష ఎన్నికల్లో పోటీపడినప్పుడు అనుర కుమార దిస్సనాయకే (ఎకెడి)కు మూడుశాతం ఓట్లు వచ్చాయి. ఇప్పుడు మరో నలభైశాతం ఓట్లు పడటానికి ప్రధాన కారణం ప్రజల ఆర్థిక దుస్థితి, దుర్భరమైపోయిన వారి దైనందిన జీవితాలు. ప్రజల్లో ఉన్న నిరాశానిస్పృహలను ఎకెడి చక్కగా వినియోగించుకున్నారు. ప్రత్యర్థులందరినీ చేతకానివారుగా చీల్చిచండాడి, తాను సచ్ఛీలుడినని చేసిన ప్రచారం జనానికి ఎక్కింది. మిగతావారంతా దోచుకోవడానికి వస్తే, తాను రక్షించడానికి వచ్చానని ఆయన చెప్పుకున్నాడు. కష్టాల్లో ఉన్న జనానికి ఇటువంటి మాటలు సులువుగా ఎక్కుతాయి కనుక, వారికి ఆయన ఓ ఉద్ధారకుడిగా కనిపించాడు. రాజపక్సేలు రగల్చిపోయిన ఆగ్గిని చల్లార్చి, పరిస్థితులను దారికి తెచ్చి, ఇరుగుపొరుగుదేశాల చేయూతతో, ఐఎంఎఫ్ ఆర్థిక సాయంతో దేశాన్ని ఎంతోకొంత గాడినపెట్టాడని మిగతా ప్రపంచమంతా అంటున్న రణిల్ విక్రమసింఘేను కూడా జనం కాదుపొమ్మన్నారు. రాజపక్సేలకు వ్యతిరేకంగా సాగిన ప్రజాఉద్యమంలో చురుకైన పాత్ర పోషించడం, అధ్యక్ష బరిలోకి దిగబోతున్నానని ముందుగానే ప్రకటించడం ఎకెడికి వివిధ వర్గాలను ఆకట్టుకోవడానికి ఉపకరించింది.

ఆయన సారథ్యం వహిస్తున్న జేవీపీకి హింసాత్మక చరిత్ర ఉంది. 1970, 80 దశకాల్లో అది సాయుధ తిరుగుబాట్లు చేసింది, వందలాదిమంది మరణించారు. ఎల్‌టీటీఈ సారథ్యంలో తమిళుల అస్తిత్వపోరాటం మొదలైన తరువాత ఈ పార్టీ లంక జాతీయవాదానికి ప్రతినిధిగా అవతరించి, ఎల్‌టీటీఈతో ప్రత్యక్ష యుద్ధం కూడా చేసింది. భారత్%–%శ్రీలంక శాంతి ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ జేవీపీ సాగించిన హింసలో వందలమంది మరణించారు. ఈ ఒప్పందం ఆధారంగా ఉనికిలోకి వచ్చిన ప్రాంతీయమండళ్ళకు కొద్దిపాటి అధికారాలు బదలాయించడాన్ని కూడా ఈ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఎకెడి విజయోత్సవంలో ఎర్రజెండాలు కనిపిస్తున్నా అది మతవాద, మితవాద పార్టీయేనని కొందరి వ్యాఖ్యానం. జేవీపీ అధ్యక్షుడైన తరువాత ఆయన గతకాలపు హింసకు క్షమాపణలు కోరారు కానీ, ప్రాంతీయమండళ్ళు కొనసాగుతాయన్న ఒక్కమాట తప్ప తమిళుల విషయంలో ఆయన వైఖరి పెద్దగా మారలేదు. ఆయనకూ, ఆయన పార్టీకి భారత వ్యతిరేకి అన్నపేరుంది. చైనా అనుకూలుత గురించి ఇక ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. ఎకెడి రాకతో, అదానీ విండ్ పవర్ ప్రాజెక్టు ప్రమాదంలో పడిందని అంటారు. భారత ప్రధాని నరేంద్రమోదీ గత పాలకులతో నేరుగా మాట్లాడి అదానీకి ఈ ప్రాజెక్టు ఇప్పించారన్న ఆరోపణలు వెల్లువెత్తినప్పటినుంచి పక్షంరోజుల క్రితం వరకూ కూడా ఎకెడి ఈ ప్రాజెక్టు రద్దు విషయంలో ఒకేమాట మీద ఉన్నారు. సోమవారం దేశ 9వ అధ్యక్షుడుగా ప్రమాణం చేస్తున్న సందర్భంలో, తాను మెజీషియన్‌ని కాదని, దేశాన్ని ఆర్థికసంక్షోభం నుంచి బయటపడవేయడానికి తన సైద్ధాంతిక కట్టుబాటుకు భిన్నమైన శక్తులతో కూడా సానుకూలంగా వ్యవహరిస్తానని తన ప్రసంగంలో మాటిచ్చారు.

వివిధ ట్రేడ్‌యూనియన్లు, సామాన్యులు ఆయనకు మద్దతుగా నిలిచిన నేపథ్యంలో, విజయావకాశాలు మెరుగుపడుతున్న తరుణంలో భారతదేశం ఆహ్వానించడం, ఆయన పర్యటించడం కూడా జరిగింది. ఇప్పుడు ఎన్నికల ఫలితాల్లో ఎకెడి అధ్యక్షుడిగా నెగ్గినట్టు తేలిన పదినిముషాల్లోనే భారత ప్రతినిధి బృందం స్వయంగా ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపింది. ఇరుగుపొరుగుదేశాలతో సత్సంబంధాలు కొనసాగుతాయన్న ఆయన హామీలో భారత్ వాటా ఎంతో భవిష్యత్తులో తేలుతుంది. 225సీట్ల పార్లమెంటులో మూడు మాత్రమే ఉన్న దిసనాయకే, ఈ వేడి చల్లారకముందే పార్లమెంటు ఎన్నికలకు పోవడానికి సిద్ధపడుతున్నారు. చట్టసభలో అవసరమైనంత సంఖ్యాబలాన్ని సాధించాక ఆ ఎర్రదనాన్ని పూర్తిగా వదిలేసి, అసలు రంగు ప్రదర్శిస్తాడని కొందరి అంచనా.

# దేని గొప్పతనం దానిదే! దేనిని చులకన చెయ్యొద్దు!!



దేవుని అద్భుత సృష్టిలో దేని గొప్పతనం దానిదే! అదే సృష్టి విశిష్టత. దేని ప్రత్యేకత, ఆధిక్యత దానిదే, దేనినీ తక్కువ అంచనా వేయడానికి వీలు లేదు. ఈ ప్రకృతి, ప్రపంచం పంచభూతాలమయం. అవే గాలి, నీరు, నిప్పు, నింగి, నేల ఇవన్నీ అతి ముఖ్యమైనవే. అయితే, గాలి, నీరు అతి ప్రధానమైనవి. ఇవి సకల జీవరాశి మనుగడకు ప్రాథమిక ఆధారం. ముఖ్యంగా గాలి, నీరు అతి ప్రధానమైనవి. కావున ఖచ్చితంగా వాటి విలువ తెలుసుకుంటూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిదీ. ఎందుకంటే అవి దొరకనప్పుడు వాటి విలువ తెలుస్తుంది. అవి ఉచితంగా అందుబాటులో ఉన్నాయంటూ వాటిపై నిర్లక్ష్యం తగదు. గాలి నీరు సహజమైన ప్రకృతి వరప్రసాదాలు. ఇవి అందరికీ ఉచితమే, అందరికీ ఒకేలా సమంగా లభిస్తుంటాయి. మనం మన నుంచి ఏమీ ఆశించకుండా అందరిని (సృష్టిని) అలరిస్తూ కాపాడుతున్నాయి. ఉచితంగా లభిస్తున్నాయి కదా అంటూ వాటిపై చిన్నచూపు తగదు. సకల ప్రాణకోటికి తక్షణ మొదటి అవసరం గాలి, తదుపరి నీరు ఆపై ఆహారం. అందుకే ఈ మూడింటిని ప్రాథమిక అవసరాలుగా పేర్కొన్నారు. కేవలం ఇవే కాదు ఆయా అవసరాల పట్ల మన ప్రవర్తన కరెక్టుగా ఉండేలా చూసుకోవాలి. దేనిని తక్కువగా చూడొద్దు. చెయ్యొద్దు, దేని ప్రత్యేకత దానిది మరి. అన్ని సమయాల్లో ఒకేరీతుల్లో వ్యవహరించాలి. అవసరం ఉన్నప్పుడు ఒక తీరు, అవసరం తీరినాక మరో తీరుగా ఉండకుండా ఇచ్చిపుచ్చుకునే ధోరణి కలిగి ఉంటూ హుందాగా విజ్ఞతతో ప్రవర్తించాలి.



సమాజంలో కొందరు మహానుభావులైతే ఉదార స్వభావులై ఇస్తూనే ఉంటారు. పుచ్చుకునే విషయమే అసలు వారు ఆలోచించరు. వారికి మనస్ఫూర్తిగా నమస్కరిస్తున్నా!

ఇక కొందరు ఎప్పుడు పుచ్చుకోవడం గూర్చే ఆలోచిస్తుంటారు. ఈ పోకడ ఏమాత్రం క్షేమకరం కాదు. ఉదార స్వభావులు విలువలను కలిగి ఉండే సంస్కారవంతులు. సహనం, క్రమశిక్షణ ఈ రెండింటినీ కలిగి ఉంటారు. ఈ రెండు అత్యుత్తమ విలువగల సుగుణాలు.

సహనం అంటే ఓర్పు, ఓర్పు అన్నింటినీ సహిస్తుంది. ఓర్పు ముందు సముద్రం సైతం చిన్నదిగా అవుతుంది. అందుకే ఓపిక సదా లాభదాయకం అంటారు. సహనం–ఓర్పు ఉన్నచోట శాంతి సౌభాగ్యాలు వర్ధిల్లుతుంటాయి. ఇందులో సందేహాలకు తావేలేదు.

క్లుప్తంగా సహనం అంటే – ఇతరుల అభిప్రాయాలను, వ్యవహారాలను, సంస్కృతి, సంప్రదాయాలను, ప్రవర్తనను తక్కువగా చూడకుండా ఉండటమే. సహనం యొక్క ఫలాలు గంభీరంగా, మధురంగా ఉంటాయి. సహనశీలురు తొందరపడరు. వినయ మనస్కులై వర్ధిల్లుతుంటారు. ఇక మరో ముఖ్యమైన విలువ క్రమశిక్షణ. క్రమశిక్షణ అన్నింటికీ మూలం. క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థా రాణించదు. ఒకవేళ రాణించిన నిలువదు. క్రమశిక్షణ లేనట్లయితే మనుగడకు అర్థం లేదు. క్రమశిక్షణ లేకుండా ఏదీ సాధించలేం. ఒకవేళ సాధించిన అది తాత్కాలికమే అవుతుంది. క్లుప్తంగా క్రమశిక్షణ అంటే–నియమబద్ధంగా, నిజాయితీగా, క్రమంగా, నిర్దిష్టంగా కేటాయించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించడమే.

క్రమశిక్షణ అనేది ఇతరులతో చెప్పించుకునే అంశంగా ఉండకూడదు. ఎవరికివారు, తమకుతాము నిర్ణయించుకుంటూ ఆచరించే అంశంగా ఉండాలి. క్రమశిక్షణ విలువలతో ఎంతటి గొప్ప విజయాన్నైనా ఇట్టే సాధించవచ్చు. ఒక్క ముక్కలో చెప్పాలంటే నియమబద్ధంగా నడుచుకోవడమే క్రమశిక్షణ అవుతుంది. సహనం, క్రమశిక్షణ గలవారు దేనినీ చులకనగా చూడరు. అన్నింటిని, అందరిని, గౌరవిస్తూ, గౌరవించబడతారు. ఏదైనా సరే, దాని విలువ రెండు సందర్భాల్లో వెల్లడవుతుంది. మొదటగా దానిని పొందినప్పుడు, రెండోది దానిని కోల్పోయినప్పుడు. దీనికి చిన్న ఉదాహరణ – తల్లి గర్భంలో చాలా సేఫ్ గా, సుఖంగా ఉన్న శిశువు, జన్మించగానే సాధారణ వాతావరణంలో ఇమడలేక, గాలి ఉనికి పట్టలేక ఇబ్బంది పడుతూ ఏడుస్తారు. తదుపరి అడ్జస్ట్ అవుతుంటారు. ఆ తరువాత ఇక గాలి ఉచితంగా సమృద్ధిగా దొరుకుతుంది కదా అని నిర్లక్ష్యంగా, చులకన చేస్తే వెంటిలేటర్ పై ఉన్నప్పుడు దాని విలువ తెలుస్తుంది. అందుకే, దేనినీ, ఎవరిని చులకనగా చూడకూడదు. తక్కువగా చూడొద్దు. దేని విలువ, ప్రత్యేకతలు దానికుంటాయి. ఈ సత్యాన్నే గ్రహిస్తూ, విజ్ఞతతో ప్రవర్తించాలి. అంతేకాని గర్వం, అహంభావం కూడదు. ఎందుకంటే, నాశనమునకు ముందు గర్వం నడుస్తుంది. హెచ్చుదలకు ముందు తగ్గింపు ధోరణి నడుస్తుంది. అందుకే, దేనికుండే విలువ, ప్రత్యేకతలు దానికుంటాయి.

*డాక్టర్ ప్రభుదయాల్*
*మాజీ సెనేట్ మెంబర్ – కాకతీయ యూనివర్సిటీ*
*జీవిత సభ్యుడు – ఐఎటిఈ*
*కొత్తగూడెం*

# పర్యావరణ ఆరోగ్యం అవసరమే



మానవాళి అభివృద్ధిలో పర్యావర ణం కీలకపాత్ర పోషిస్తుంది. పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం అంత ఆరోగ్యంగా ఉంటాం. మన చుట్టూ జీవ, నిర్జీవ అంశాలన్నింటినీ పర్యావరణం అంటారు.

పర్యావరణ ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ఒక నిర్దిష్ట ప్రాంత భౌతిక రసాయన, సాంస్కృతిక వాతావరణాన్ని ఆ ప్రాంతం యొక్క పర్యావరణ ఆరోగ్యం అంటారు. ఇది ఆ ప్రాంతం యొక్క కాలుష్య స్థాయి, జీవావరణంలో వైవిధ్యం, పరిశుభ్రమైన త్రాగునీరు అందుబాటు , పారిశుధ్య పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణ సమస్యల కారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపితుంది. అంతేకాక వందకు మించి అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని పేర్కొంది.

ప్రపంచవ్యాప్తంగా 155 దేశాలు తమ పౌరులకు జాతీయచట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల మేరకు ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూ,వాయు,జల, వాయు, రసాయన కాలుష్యాల లాంటి

“పర్యావరణ ప్రమాదాల”తో ఇరవై మూడు శాతం మరణాలు సంభవిస్తున్నాయని నివేదించడం గమనార్హం. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధికి ఆహార భద్రతకు ముప్పు తెస్తుంది. గత పది సంవత్సరాలు నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూ వస్తుంది. ఇందులో శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీ గ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడడం, అకాల వరదలు , తుఫానులు సాధారణం అయిపోయాయి. వాతావరణ మార్పు సూక్ష్మజీవుల మనుగడను, వైరస్ల వ్యాప్తిని




సులభతరం చేస్తుంది. యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాలచే తయారు చేయబడిన ఎన్విరాన్‌మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ (ఇపిఐ) 2024 ప్రకారం మొత్తం 180 దేశాలలో ఎస్టోనియా (75.3 ), లక్సెంబర్గ్ (75.0), జర్మనీ (74.6) ఫిన్లాండ్ (73.7), యునైటెడ్ కింగ్‌డమ్ (72.7) మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. మనదేశం 27.6 స్కోర్‌తో 176వ స్థానంలో నిలిచింది. వాయు నాణ్యత, ఉద్గారాలు, జీవవైవిధ్య పరిరక్షణతో సహా అనేక రంగాలలో భారతదేశ పనితీరు పేలవంగా ఉందని ఇపిఐ తెలిపింది. మనదేశం బహుళ రంగాలలో స్థిరత్వాన్ని సాధించడంలో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. వాతావరణ, పర్యావరణ లక్ష్యాలను చేరుకోవడానికి సంవత్సరానికి 160 బిలియన్ల యుఎస్ డాలర్ల ఆర్థిక పెట్టుబడులు అవసరం.

**పర్యావరణంలో సవాళ్లు:**

2023 చివరి నాటికి వాతావరణములో కార్బన్డైఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తుంది. అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు మొదటిసారిగా 20 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో శాశ్వత మంచు కరుగుతుంది. క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాల జనాభా పరిమాణాలు 1970 నిండి 2016 మధ్య సగటున 68 శాతం క్షీణతను చవిచూశాయని ప్రపంచ వన్యప్రాణి నిధి ( వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ) ఈ మధ్యనే ఒక నివేదికలో తెలిపింది. దీని వలన జీవ వైవిధ్యం దెబ్బ తినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి , కాగితాలు తయారు చేయడానికి ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 1 కోటి హెక్టార్లకు పైగా చెట్లను నరుకుతున్నారు. ఇది అటవీ నిర్మూలనకు కారణమవుతుంది.

మరో అతిపెద్ద పర్యావరణ సమస్యలలో వాయుకాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షలు మంది మరణిస్తున్నారు. ప్రతీ పదిలో తొమ్మిది మంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.

భూమిపై ఉన్న సముద్రామట్టం సంవత్సరానికి సగటున 3.2 మిమీ పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి అవి దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల సముద్ర తీరప్రాంతం ముంపునకు గురై అక్కడ నివాసముండే సుమారు 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలుకు వలస వెళ్ళడం కారణంగా వారు వెళ్ళే ప్రాంతాలలో జనాభా పెరగడమే కాకుండా, అక్కడ ఉండే వనరులు అధిక వినియోగానికి గురవుతాయి.

ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇలా కొనసాగితే 2030 నాటికి ఇప్పుడున్న అడవులలో 10% మాత్రమే కలిగి ఉండవచ్చు. రాబోయే 100 సంవత్సరాల లోపులోనే అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. మహాసముద్రాలు భూమి యొక్క వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్‌లో 30% గ్రహిస్తాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన 2050 నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3 నుండి 6% సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదాపు ప్రతిచోటా ఉండవలసిన దాని కంటే చాలా తక్కువగా ఉంటుంది. ఇది నేల కోతకు సంకేతం.

**పరిష్కారాలు:**

వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి. విద్యుత్ ఆధారిత వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. హరిత వాయువులు విడుదల చేసే పరిశ్రమలను మూసివేయాలి. నిబంధనలు పాటించని వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి. కార్బన్ పన్నులు విధించాలి. పంటలలో రసాయనక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ పద్దతులలో వ్యవసాయాన్ని చేపట్టాలి. అటవీ నిర్మూలనను అడ్డుకోవాలి. అక్రమ మైనింగ్ చేసే వారిపై ఉక్కుపాదం మోపాలి. కాగితం నుండి డిజిటల్ కు మారాలి. సింగిల్ యూస్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి. నదుల అనుసంధానం చేయడం వలన వరదల ప్రభావాన్ని తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజలలో చైతన్యం కలిగించాలి. పర్యావరణ ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యమై మనందరి ఆరోగ్యాన్ని కాపాడుకుందాం.

*జనక మోహన రావు దుంగ*
*ఫోన్: 8247045230*

# విషయవాంఛను వదులుకోవాలి

భక్తి



“ఇంద్రియాల ద్వారా విషయాలను స్వీకరించని వ్యక్తి నుంచి ఇంద్రియ వస్తువులు దూరమైపోతాయి. కానీ ‘రస్’ (కాంక్ష/రాగం) దూరం కాదు. పరమాత్మను తెలుసుకున్నప్పుడు మాత్రమే కోరిక అంతమైపోతుంది” అని శ్రీకృష్ణుడు బోధిస్తున్నాడు. ఇంద్రియాలకు మెదడులో నియంత్రకాలు ఉంటాయి. మనస్సు అనేది ఇంద్రియ నియంత్రకాల కలయిక. ఈ నియంత్రకాలపై దృష్టి సారించాలని శ్రీకృష్ణుడు మనకు సలహా ఇస్తున్నాడు. ఇక్కడ శ్రీకృష్ణుడు ‘రస్’ అనే పదాన్ని ఉపయోగించాడు. పండిన పండ్లను కోసి, పిండినప్పుడు తప్ప రసం కనిపించదు. పాలలో ఉండే వెన్న పరిస్థితి కూడా అంతే. అలాగే ఇక్కడ ‘రస్’ అంటే ఇంద్రియ నియంత్రకాలలో ఉండే అంతర్గతమైన కోరిక. అజ్ఞాన స్థాయిలో... ఇంద్రియాలతో ఇంద్రియ వస్తువులు జతపడి ఉంటాయి. సుఖ దుఃఖాల ద్వంద్వాల మధ్య ఊగిసలాడుతూ ఉంటాయి. తదుపరి దశలో... కోరికలను తీర్చుకొనే మార్గం లేక... ఆ కోరికలను మనం వదిలేస్తాం. ఉదాహరణకు... డబ్బు లేకపోవడం లేదా వైద్యుల సలహా లాంటి బాహ్య పరిస్థితుల కారణంగా... మిఠాయి లాంటి ఇంద్రియ వస్తువులను వదిలేస్తాం. కానీ మిఠాయి పట్ల కోరిక మిగిలిపోతుంది. నైతికత, దేవుడు లేదా చట్టం పట్ల భయం, ప్రతిష్ట పోతుందనే అనుమానం, వృద్ధాప్యం లాంటి బాహ్య పరిస్థితుల కారణంగా కోరికలను వదిలేస్తాం. కానీ ఏ కారణం లేకుండానే విషయవాంఛలను అంటే అన్ని కోరికలను వదిలేసే పరమ దశ గురించి శ్రీకృష్ణుడు పై శ్లోకంలో సూచిస్తున్నాడు.

దీని కోసం ఒక ఆచరణాత్మకమైన చిట్కాను శ్రీకృష్ణుడు చెప్పాడు. అక్కడ ఆయన ఇంద్రియాలను ఆడని గుర్రాలతో పోల్చాడు. శిక్షకుడు కొంతకాలం వాటితోపాటు పరుగెత్తి... వాటిని నియంత్రణలోకి తీసుకువస్తాడు. వాటిని పూర్తిగా అర్థం చేసుకున్నాక... తన ఇష్టానుసారం వాటి మీద స్వారీ ప్రారంభిస్తాడు. ఇక్కడ గమనించవలసిన రెండు విషయాలు ఏమిటంటే... శిక్షకుడు గుర్రాలను ఒక్కసారిగా నియంత్రించలేదు. అలా చేస్తే అవి అతణ్ణి కింద పడేస్తాయి. అదే విధంగా, మన ఇంద్రియాలను ఒక్కసారిగా నియంత్రించడం ప్రారంభించలేం. వాటిని అర్థం చేసుకొని, నెమ్మదిగా అదుపులోకి తేవాలి. అంతవరకూ కొంతకాలం పాటు వాటి వ్యవహారాలకు అనుగుణంగా నడుచుకోవాలి. రెండోది, మనం ఇంద్రియాల ప్రభావంలో ఉన్నప్పుడు... వాటిని ప్రస్తుతం నియంత్రించలేకపోయినా.... భవిష్యత్తులో నియంత్రించాలనే నిరంతర అవగాహన మనకు ఉండాలి. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడనట్టు... అవగాహన, కోరిక... ఈ రెండిటిలో ఒకటి మాత్రమే మనలో ఉండగలదు. అవగాహన ఉన్నప్పుడు మనల్ని కోరికలు వాటి అధీనంలోకి తీసుకోలేవు. ఎందుకంటే అజ్ఞానంలో ఉన్నప్పుడే వాటి అధీనంలోకి మనం వెళ్ళడం జరుగుతుంది.

## నాటు గుడ్డులో పోషకాలు ఎక్కువ?

తెల్ల గుడ్లు, నాటు గుడ్లు... ఈ రెండూ మార్కెట్లో దొరుకుతున్నాయి. అయితే తెల్ల గుడ్ల కంటే నాటు గుడ్లలోనే పోషకాలు ఎక్కువగా ఉంటాయనే అపోహ స్థిరపడిపోయింది. కానీ నిజానికి పోషకాల పరంగా రెండు గుడ్లూ సమానమే! రెండింట్లోనూ ఒకే రకమైన పోషకాలు, ప్రొటీన్, విటమిన్లు, ఖనిజ లవణాలు ఉంటాయి. అలాంటప్పుడు నాటు గుడ్డు పెంకు గోధుమ రంగులో ఎందుకుంది? అనే అనుమానం రావచ్చు. గుడ్లు పెట్టే ప్రక్రియలో, పెంకు మీద పిగ్మెంట్లు చేరుకోవడం వల్లే పెంకు రంగు మారుతుంది. అంతే తప్ప పెంకు రంగు గోధుమ రంగులో ఉన్నంత మాత్రాన నాటు గుడ్లలో పోషకాలు ఎక్కువగా ఉంటాయనుకోవడం అపోహ మాత్రమే!





నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్
గురువారం
26, సెప్టెంబర్, 2024

# బుకర్ బరిలో... అతివలు అయిదుగురు



ఆర్బిటాల్



హెల్డ్



స్టోన్ యార్డ్ డివోషనల్



: క్రియేషన్ లేక్




ది సేఫ్ కీప్

బుకర్ ప్రైజ్... ఆంగ్ల సాహిత్యంలో ప్రతిష్టాత్మక పురస్కారాల్లో ఒకటి. దీనికి షార్ట్‌లిస్ట్ అయ్యే వారిలో ప్రతిసారీ పురుషులే ఎక్కువ. ఈ ఏడాది మాత్రం... ఎంపికైన ఆరుగురిలో అయిదుగురు రచయిత్రులే. యాభై అయిదేళ్ళ 'బుకర్' చరిత్రను తిరగరాసిన ఆ మహిళలు ఎవరంటే...

**సమంతా హార్వే**
**వయసు: 49 దేశం: బ్రిటన్**
**బుకర్‌కు ఎంపికైన రచన: ఆర్బిటాల్**

సమంతా రచనా శైలిని ప్రముఖ రచయిత్రి వర్జీనియా ఉల్ఫ్‌తో పోలుస్తారు అభిమానులు. ఆమె రాసిన అయిదు నవలలు అటు పాఠకుల నుంచి, ఇటు విమర్శకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందాయి. ఆమె 'యూనివర్సిటీ ఆఫ్ యార్క్', 'యూనివర్సిటీ ఆఫ్ షెఫ్‌ఫీల్డ్స్'లో ఫిలాసఫీ చదివారు. కవితాత్మకమైన వచనం ఆమె ప్రత్యేకత. మానవ మనస్తత్వం గురించి లోతైన విశ్లేషణలు ప్రధానంగా ఉంటాయి. సమంతా రచనలు పన్నెండుకు భాషల్లో అనువాదమయ్యాయి. వాటికి పలు పురస్కారాలు దక్కాయి. "అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో ఉన్న ఆరుగురు వ్యోమగాముల చుట్టూ ఇది తిరుగుతుంది. 'భూమిలేని జీవితం ఏమిటి? మానవాళి లేని భూమి ఏమిటి?' అని ఆ వ్యోమగాములు ఆలోచించడం ప్రారంభిస్తారు. భూమి దిగువ కక్ష్యలో మానవులు నివాసం ఏర్పరచుకోవడం గురించి రాయాలని పాతికేళ్ళుగా అనుకుంటున్నాను. అయితే సైన్స్‌ఫిక్షన్‌గా కాదు, వాస్తవికత ఉట్టిపడేలా. అందరూ నివసించాలని కోరుకొనే ఒక ప్రదేశం సౌందర్యాన్ని ఒక ప్రకృతి రచయిత మాదిరిగా కళ్ళకు కట్టేలా చెప్పగలనా? ఇవీ నా ఆలోచనలు. ఈ రచన 'బుకర్' పరిశీలనలో ఉన్నందుకు సంతోషంగా ఉంది" అంటూ 'ఆర్బిటల్' నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. సమంతా.

**అన్నే మైఖెల్స్**
**వయసు: 66 దేశం: కెనడా**
**బుకర్‌కు ఎంపికైన రచన: హెల్డ్**

ఇరవయ్యేనిమిదేళ్ళ కాలంలో అన్నే మైఖెల్స్ రాసినవి మూడే నవలలు. మొదటి నవల 'ఫ్యూజిటివ్ పీసెస'కు అక్షరాలా పన్నెండు పురస్కారాలు వచ్చాయి. రెండో నవల 'వింటర్ వాలెట్'కూ అద్భుతమైన ఆదరణ దక్కింది. ఆ తరువాత పధ్నాలుగేళ్ళకు... తన మూడో నవల 'హెల్డ్'తో మళ్ళీ సంచలనం సృష్టిస్తున్నారామె. అన్నే కేవలం నవలాకర్త మాత్రమే కాదు... గొప్ప కవయిత్రి. కవితా రచనను ప్రారంభించిన తొలి రోజుల్లోనే ఆమె వెలువరించిన తొలి సంకలనం 'ది వెయిట్ ఆఫ్ ఆరెంజెస'ను 'కామన్వెల్త్ పొయెట్రీ ప్రైజ్ ఫర్ ది అమెరికాస్' పురస్కారం వరించింది. ఆ తరువాత వరుసగా ప్రచురితమైన మరో ఆరు కవితా సంకలనాలు... ఆస్ట్రేలియాలో అత్యుత్తమ కవయిత్రుల్లో ఒకరిగా ఆమెను నిలబెట్టాయి. మఆమె రచనలు, వాటి అనువాదాలు 45కు పైగా దేశాల్లో ప్రచురితమయ్యాయి. ఈ ఏడాది 'బుకర్ ప్రైజ్'కు షార్ట్‌లిస్ట్ అయిన 'హెల్డ్' నవల... నాలుగు తరాల జీవిత సమాహారం. "ఆ నవల రాస్తున్నంత కాలం... 'ఈ అత్యవసరమైన సమయాల్లో... వినలేనంత చిన్నదైనా సరే... ఎలాంటి స్వరం మనకు అవసరం?' అని ప్రతిరోజూ నన్ను నేను ప్రశ్నించుకున్నాను. దానికి అనుగుణంగానే కథా నేపథ్యాన్ని, శైలిని ఎంచుకున్నాను" అంటూ 'హెల్డ్'ను రాయడం వెనుక తన ఆలోచనలను అన్నే పంచుకున్నారు.

**ఛార్లెట్ వుడ్**
**వయసు: 59 దేశం: ఆస్ట్రేలియా**
**బుకర్‌కు ఎంపికైన రచన: స్టోన్ యార్డ్ డివోషనల్**

పలు ప్రతిష్టాత్మకమైన బహుమతుల జాబితాలో తరచూ కనిపించే పేరు ఛార్లెట్ వుడ్. విమర్శకుల ప్రశంసలూ ఆమెకు కొత్త కాదు. కొన్ని పదుల అవార్డుల్ని గెలుచుకున్న ఆమెను 'సొంత గొంతు కలిగిన, ప్రేరణ కలిగించే ఆస్ట్రేలియన్ రచయితల్లో ఒకరు' అని 'ది ఆస్ట్రేలియన్' పత్రిక ప్రశంసించింది. క్రియేటివ్ ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీ అందుకొని, 'యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్'లో పిహెచ్‌డి చేసిన ఛార్లెట్ పాత్రికేయ వృత్తిలో కొన్నాళ్ళు ఉన్నారు. 'పీసెస్ ఆఫ్ ఎ గర్ల్'తో ఆమె రచనా వ్యాసంగం ప్రారంభమయింది. ఏడు నవలలతో పాటు కొన్ని కాల్పనికేతర రచనలు కూడా చేశారు. కిందటి ఏడాది ప్రచురితమైన 'స్టోన్ యార్డ్ డివోషనల్' నవల ఈ ఏడాది 'బుకర్ ప్రైజ్'కు షార్ట్‌లిస్ట్ అయింది. "ఈ నవలలోని అంశాలన్నీ నా జీవితం, బాల్యానికి సంబంధించినవి. వాటిని ఏకంతంగా గడిపే ఒక మత సమాజం గురించి నేను ఊహించుకున్న కథతో కలగలిపాను. ఈ నవలను కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో రాశాను. అప్పుడే నేను తీవ్ర అనారోగ్యం నుంచి బయటపడ్డాను. కొవిడ్, అస్వస్థత... ఈ రెండూ మానసికంగా అనిశ్చితి కలిగించాయి. గందరగోళంలో నిశ్చలత్వాన్ని సాధించడంలో నైపుణ్యం పొందడానికి ప్రయత్నించాను. ముందే చెప్పినట్టు అందరికీ దూరంగా ఉండే ఒక మత సమాజంలో క్షమాగుణం, దుఃఖం, మహిళలతో స్నేహాల కోసం నిర్భయమైన అన్వేషణే ఈ నవల" అంటారు ఛార్లెట్.

**రాచెల్ కుష్నర్**
**వయసు: 55 దేశం: అమెరికా**
**బుకర్‌కు ఎంపికైన రచన: క్రియేషన్ లేక్**

అయిదేళ్ళ వయసులో... అమ్మ చెయ్యి పట్టుకొని బుక్ స్టోర్స్‌లో బిడియంగా అడుగుపెట్టిన రాచెల్ కుష్నర్‌కు బాల్యం నుంచే పఠనం ప్రధాన ఆసక్తిగా మారింది. 'పొలిటికల్ సైన్స్-ఫారిన్ పాలసీ'లో బ్యాచిలర్ డిగ్రీ చదివారు. ఆ తరువాత స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌లో ఇటలీకి వెళ్ళి.. 'బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్' పూర్తి చేశారు. కొలంబియా యూనివర్సిటీలో క్రియేటివ్ రైటింగ్‌లో 'మాస్టర్ ఆఫ్ ఫైనార్ట్స్' డిగ్రీ తీసుకున్నారు. చదువుకొనే రోజుల్లోనే సంపాదన కోసం నైట్ క్లబ్‌లో క్లర్క్‌గా పని చేశారు. అనంతరం న్యూయార్క్‌లో ఎనిమిదేళ్ళు పాత్రికేయురాలిగా ఉన్నారు. 'గ్రాండ్ స్ట్రీట్' తదితర పత్రికలకు ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలోనే కళారంగంపై రాచెల్ రాసిన వ్యాసాలు ఆమెకు మంచి గుర్తింపు తెచ్చాయి. 2008లో విడుదలైన 'టెలెక్స్ ఫ్రమ్ క్యూబా' ఆమె మొదటి నవల. 1967లో జరిగిన 'ఆరు రోజుల (అరబ్-ఇజ్రాయెల్) యుద్ధం' యాభయ్యో వార్షికోత్సవం సందర్భంగా... ఇజ్రాయిల్ ఆక్రమణపై ఒక పుస్తక ప్రచురణకు నిర్ణయించిన 'బ్రేకింగ్ ది సైలెన్స్' సంస్థ తరఫున 2016లో ఇజ్రాయెల్ వెళ్ళారు. ఆ సందర్శన తన దృక్పథంలో అనేక మార్పులు తీసుకువచ్చిందని ఆమె చెబుతారు. ఇప్పటివరకూ ఆమె ఏడు నవలలు రాశారు. తాజా నవల 'క్రియేషన్ లేక్',,, 'బుకర్ ప్రైజ్'కు షార్ట్‌లిస్ట్ అయింది. సీక్రెట్ ఏజెంట్ అయిన ముప్ఫై నాలుగేళ్ళ అమెరికన్ మహిళ ప్రధాన పాత్రగా ఈ కథ నడుస్తుంది. "ఫ్రాన్స్ రాజధాని పారిస్ నుంచి ఆ దేశంలోని గ్రామీణ ఔట్‌పోస్టుకు వెళ్ళే యువకుల బృందం గురించి నేను చాలా కాలంగా ఒక కథ చెప్పాలనుకున్నాను. అదే సమయంలో పూర్వ చరిత్ర మీద నాకు ఆసక్తి కలిగింది.. 'మనం ఎక్కడికి వెళ్తున్నాం? ఎక్కడున్నాం?' అనే ప్రశ్న మనం వేసుకోవాలి. ఆ ప్రశ్న వేసుకోడానికి ప్రతి రోజూ సరైన తరుణమే అనుకుంటాను. ఈ సంఘర్షణను ప్రతిఫలించే స్పై థ్రిల్లర్... క్రియేషన్ లేక్" అంటూ తన రచన గురించి వివరించారు

**యేల్ వాన్ డెర్ వూడెన్**
**వయసు: 37 దేశం: నెదర్లాండ్స్**
**బుకర్‌కు ఎంపికైన రచన: ది సేఫ్ కీప్**

ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో యూదు తల్లికి, యూదేతర తండ్రికి యేల్ వాన్ జన్మించారు. ఆ తరువాత ఆమె కుటుంబం నెదర్లాండ్స్‌కు వలస వెళ్ళింది. చరిత్ర, సాహిత్యం ఆమె అభిమాన విషయాలు. పలు యూనివర్సిటీల్లో క్రియేటివ్ రైటింగ్, స్టోరీ టెల్లింగ్, లిటరేచర్ గురించి బోధించారు. అనేక పత్రికల్లో కళలు, సాహిత్యంపై వ్యాసాలు రాశారు. ఆమె కథలు ఎన్నో బహుమతులను అందుకున్నాయి. ఈ ఏడాది 'బుకర్ ప్రైజ్'కు షార్ట్‌లిస్ట్ అయిన 'ది సేఫ్ కీప్' ఆమె తొలి నవల. అంతేకాదు... ఆ బహుమతికి నామినేట్ అయిన తొలి డచ్ రచయితగానూ చరిత్రకెక్కారు. "ఈ నవల ఎందుకు రాశాననే ప్రశ్నకు... అనేక సమాధానాలు ఉన్నాయి. నెదర్లాండ్స్‌లో స్థిరపడిన ఇజ్రాయిలీ కుటుంబం మాది. వలస వచ్చిన చోట మా అస్తిత్వ మూలాల గురించి ఆలోచన, వాటిని వెతుక్కొనే ప్రయత్నాలు ఎంతో సంఘర్షణాత్మకమైనవి. ఒకసారి... నా సన్నిహితుల అంత్యక్రియల్లో పాల్గొని, కారులో తిరిగి వస్తున్నాను. విశాలమైన డచ్ వ్యవసాయ క్షేత్రాలు దారిలో కనిపిస్తున్నాయి. ఏదో దుఃఖం నాలో కదిలింది. దాని నుంచి ఎలా తప్పించుకోవాలి? అప్పుడు ఒక ఇల్లు, ఒక మహిళ, ఒక అపరిచితుడు... ఈ పాత్రలు నాలో మెదిలాయి. అదే రెండో ప్రపంచయుద్ధం ముగిసిన పదిహేనేళ్ళ తరువాత... నెదర్లాండ్స్‌లో జరిగే ఫ్యామిలీ డ్రామా- ది సేఫ్ కీప్" అంటూ తన నవల నేపథ్యాన్ని వివరించారు యేల్ వాన్. ప్రస్తుతం బోధన కొనసాగిస్తూనే... రచనా వ్యాసంగంలో తదుపరి అడుగులకు ఆమె సిద్ధమవుతున్నారు.

# షుగర్ అదుపులో ఉండాలంటే.. వీటిని ఆహారంలో భాగం చేసుకోండి..!



వయసుతో నిమిత్తం లేకుండా ఇప్పుడు అన్ని వయసుల వారికి మధుమేహం ( వస్తున్నది. ఈ దీర్ఘకాలిక వ్యాధి ఇంతలా పెరిగిపోవడానికి కారణం.. సమయపాలన లేని ఆహారపు అలవాట్లు, నిద్రలేమి ఒత్తిళ్లతో కూడిన జీవన విధానమేనని వైద్యులు చెబుతున్నారు. అయితే ఒక్కసారి మనం షుగర్ బారిన పడ్డామంటే.. దానికితగ్గ మెడిసిన్లు వాడటం ఎంత ముఖ్యమో తగిన ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. లేదంటే ఒంట్లో చక్కెర స్థాయిలు పెరిగి మరిన్ని ఇబ్బందుల్లో పడటం ఖాయం. కాబట్టి మధుమేహులు తప్పకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..?

**ఆకు కూరలు**

షుగర్ పేషెంట్లకు అన్ని రకాల ఆకు కూరలు మంచివే. అయితే అన్నిటికంటే పాలకూర ఇంకా మంచిది. ఎందుకంటే దీనిలో కావాల్సినంత ఫైబర్ ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం వెంటనే జీర్ణం కాకుండా చూస్తుంది. దీనివల్ల ఆహారంలోని చక్కెరలు ఒకేసారి రక్తంలో కలువకుండా ఉంటాయి. షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉండదు.

**కాయగూరలుజి**

ఇక కాయగూరల విషయానికొస్తే మధుమేహం ఉన్నవారు టమాట, వంకాయ, బీరకాయ, గోకరకాయ, చిక్కుడుకాయ, బెండకాయ, క్యాబేజి, కాలీఫ్లవర్, బ్రకోలి, దోసకాయ, మునగకాయ, సొరకాయ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. అయితే వీటన్నిటికంటే టమాటాలు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువ. పైగా %జ% విటమిన్ ఉంటుంది. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారికి కంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి టమాటాల్లో ఉండే విటమిన్ కంటి చూపును మెరుగుపరుస్తుంది.

**బ్రకోలి**

డయాబెటిస్ ఉన్నవారికి బ్రకోలీ కూడా మంచి ఆహారం. దీనిలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉంటాయి. ఫైబర్‌తోపాటు విటమిన్ ఉంటాయి. దాంతో ఇది మన రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో గుండె సమస్యలు రాకుండా చేసే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది శరీరంలో వేడిని కూడా తగ్గిస్తుంది.

**పప్పు దినుసులు**

షుగర్ పేషెంట్ల ఆహారంలో పప్పు దినుసులు ఎక్కువగా ఉండేలా చూడాలి. పప్పు దినుసుల నుంచి లభించే ప్రొటీన్‌లు మాంసాహారంలో లభించే ప్రొటీన్‌ల కంటే మేలైనవి. ఇవి ప్రొటీన్లతోపాటు ఫైబర్స్‌ను కూడా అధికంగా కలిగి ఉంటాయి. ఈ రెండు పదార్థాలు రక్తంలోని చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచుతాయి.


**చేపలు**

మధుమేహం ఉన్నవారు చేపలు తింటే చాలా మంచిది. హెర్రింగ్, సార్డైన్, సాల్మన్, అల్బకోర్, ట్యూనా, మాకేరాల్ వంటి చేపల్లో ఒమేగా-3 ఫాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె, రక్తనాళాల ఆరోగ్యాన్ని పెంచుతాయి. అందుకే షుగర్ పేషెంట్లు వారంలో ఒక్క రోజైనా చేపలను తింటే మంచిది. అయితే వేపుళ్ల రూపంలో కాకుండా, ఉడికించి తినడం ఉత్తమం.

**ఓట్స్, బెర్రీస్**

ఇవి శరీరంలోని చెడు కొవ్వులను తగ్గించి, రక్తంలోని చక్కెర స్థాయిలను సాధారణ స్థితిలో ఉంచే ఆరోగ్యవంతమైన ఫైబర్‌ను కలిగి ఉంటుంది. ప్లెయిన్ ఓట్స్ తక్కువ చక్కెరలను కలిగి ఉండి, నెమ్మదిగా జీర్ణమవుతాయి. బెర్రీస్ తక్కువగా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి. దాంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంటాయి.

# ఆరోగ్య సల్ఫర్..!




గుడ్లలో ప్రోటీన్లతో పాటు సల్ఫర్ కూడా అధికంగా ఉంటుంది. గుడ్డును ఉడికించి తినడం వల్ల ప్రోటీన్లు, ఖనిజాలు శరీరానికి అందుతాయి.

-వెల్లుల్లి, ఉల్లి, ఉల్లికాడలు, కేసరము వంటి కూరగాయల్లో సల్ఫర్ అత్యధికంగా ఉంటుంది. పెద్దపేగు, ఊపిరితిత్తులు, ఆహార నాళాల్లో క్యాన్సర్ కణాల వ ృద్ధిని నిలువరిస్తుంది.

-అవిసె గింజల్లో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ అత్యధికంగా ఉంటాయి. ఎమినో ఆమ్లాల వల్ల మెదుడు, కాలేయం మంచిగా పనిచేస్తాయి.

-చిక్కుళ్లు, ఎండిన బీన్స్, సోయా బిన్స్ వంటి ధాన్యాల్లో సల్ఫర్ అత్యధికంగా ఉంటుంది.

## బరువు పెరగడం లేదా?



మీ పిల్లలు పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్నారా? కండ పుష్టిలేక నీరసించిపోతున్నారా? అయితే ప్రొటీన్లు శరీరానికి అధికంగా అందించే ఈ ఆహారం పెట్టండి.

-పాల ద్వారా లభించే వెన్నలో ఆరోగ్యకరమైన కొవ్వులు కండపుష్టికి సాయపడుతాయి. పిల్లల ఆహారంలో వెన్నను భాగం చేస్తే సులభంగా బరువు పెరుగుతారు.

-పాలు, మీగడలో కూడా అధిక కేలరీలు ఉంటాయి. ప్రతిరోజూ రెండు గ్లాసుల పాలు తాగిస్తే మంచి ఫలితం ఉంటుంది. తినడానికి ఏమైనా ఇవ్వాలనుకుంటే త ృణధాన్యాలు, మీగడ ఉండేలా చూసుకోండి.

-తక్కువ ధరలో అధిక మాంసక ృత్తులు అందించే ఆహారం కోడిగుడ్లు. రోజువారీ ఆహారంలో గుడ్డును చేర్చితే బరువు పెరగడమే కాదు.. తెలివితేటలు కూడా పెరుగుతాయి.

-అధిక కేలరీలు ఉండి తక్షణమే శక్తినిచ్చే పండు అరటి. ఇవి పిండి పదార్థాలను అందించడమే కాకుండా, ఆరోగ్యకరమైన కొవ్వును పెంచుతాయి.

-చికెన్ కండరాలను పెంచడంలో సాయపడుతుంది. తక్కువ బరువుతో బాధపడే చిన్నారులకు రోజూ అవసరమైనంత చికెన్ తినిపించాలి.-అవకాడో పండులో ఉండే కొవ్వు, పోషకాలు పిల్లల ఎదుగుదలకు దోహదం చేస్తాయి. క్రమం తప్పకుండా ఇవి తినడం వల్ల బరువు పెరుగుతారు.

# దలాల్ స్ట్రీట్ రికార్డ్ రన్.. తొలిసారి 26వేల ఎగువన ముగిసిన నిఫ్టీ



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి జీవితకాల గరిష్ఠానికి చేరాయి. ముగింపులో తొలిసారిగా రికార్డు స్థాయిలో ముగిశాయి. తొలిసారిగా నిఫ్టీ 26వేల పాయింట్ల ఎగువన ముగిసింది. బుధవారం ఉదయం మార్కెట్లు ఫ్లాట్‌గా మొదలయ్యాయి. చివరి సెషన్‌లో మెటల్, మీడియా, ఎనర్జీ రంగాల షేర్ల మద్దతుతో లాభాల్లో ముగిశాయి. ఉదయం సెన్సెక్స్ పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది. ఆ తర్వాత సూచీలు ఒడిదొడుకులను ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో 84,743.04 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. అత్యధికంగా 85,247.42 పాయింట్లకు పెరిగింది.
చివరకు 255.83 పాయింట్ల లాభంతో 85,169.87 పాయింట్ల వద్ద రికార్డు స్థాయిలో ముగిసింది. నిఫ్టీ 63.75 పాయింట్ల లాభంతో 26,004.15 వద్ద స్థిరపడింది. మొదటిసారిగా నిఫ్టీ 26పాయింట్ల ఎగువన ముగిసింది. నిఫ్టీలో పవర్ గ్రిడ్ కార్ప్, ఎ న్ టీ వీ సీ ,
యాక్సిస్ బ్యాంక్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఎల్‌టీఐఎండ్‌ట్రీ, టెక్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, టాటా మోటార్స్, టైటాన్ కంపెనీ నష్టపోయాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం చొప్పున పతనమయ్యాయి. పవర్, మెటల్, మీడియా, రియల్టీ సూచీలు 0.5–3 శాతం వరకు పెరిగాయి. ఎఫ్ఎంసీజీ, పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ 0.5–1 శాతం వరకు తగ్గాయి.




## ఒక శాతం వడ్డీ రేటుతో బంగారం రుణాలు



**హైదరాబాద్- నవభూమి:** బంగారం రుణాల కోసం చూసే వారి కోసం ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ బంపర్ ఆఫర్ ప్రకటించింది. బుధవారం నుంచి ఈ నెలాఖరు వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నెలకు ఒక శాతం వడ్డీ రేటుకే పసిడి రుణాలు అందజేస్తామని ప్రకటించింది. ఈ రుణాలు తీసుకోవడంపై ఆసక్తి ఉన్న వ్యక్తు లు తమ బ్రాంచీ కార్యాలయాలు లేదా తమ వెబ్‌సైట్ ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చని తెలిపింది.

## ఒకేసారి ఆరు డైరెక్ట్ ఫ్లైట్లు




**హైదరాబాద్-నవభూమి:** ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో.. హైదరాబాద్ నుంచి ఒకేసారి ఆరు రూట్లలో విమాన సేవలు ప్రారంభించింది. మంగళవారం శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి అగర్తాల, జమ్ము, ఆగ్రా, కాన్పూర్, ఆయోధ్య, ప్రయాగ్‌రాజ్‌లకు నేరుగా విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది.

## స్టోర్మ్ సీరీస్ ప్రత్యేక ఎడిషన్స్‌ను

# విడుదల చేసిన జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా



**గురుగ్రామ్- నవభూమి:** ఎంజి హెక్టర్ ప్రత్యేకమైన ఎడిషన్ SNOWSTORM విడుదల గురించి జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఈరోజు ప్రకటించింది. ఇది భారతదేశపు మొదటి ఇంటర్నెట్ ఎస్ యువి అస్టర్ యొక్క BLACK-STORM2024 పరిమితమైన ఎడిషన్' – ఇది తన శ్రేణిలో భారతదేశపు అత్యంత ఆధునికమైన ఎస్ యువి. ద హెక్టర్ SNOWSTORM ఎస్ యువి ఆకర్షణీయమైన, దృఢమైన లక్షణం కలిగిన టెక్-సమృద్ధియైన వాహనం కోరుకునే ఔత్సాహికుల కోసం పరిపూర్ణమైన ఎంపికగా మారింది. ప్రీమియం ఇంటీరియర్స్ తో అస్టర్ BLACKSTORM యొక్క బ్లాక్-థీమ్డ్ ఎక్స్ రియర్ బోల్డ్, ఆధునికమైన, స్టైలిష్ ఎస్ యువి కోసం అన్వేషించే కస్టమర్లకు ఆకర్షణీయమైన ఎంపికను అందిస్తోంది.
5.6, 7- సీటర్ ఆకృతులలో లభించే, ఎంజి హెక్టర్ BLACKSTORMశ్రేణి రూ. 21,52,800/- లక్షలకు (ఎక్స్-షోరూం) ప్రారంభమవుతుంది అస్టర్ BLACK-STORM 2024 పరిమితమైన ఎడిషన్ రూ. 13,44,800/- లక్షలకు (ఎక్స్-షోరూం)లభిస్తోంది.
ఈ విడుదల గురించి మాట్లాడుతూ, సతీందర్ సింగ్ బాజ్వా, ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ఇలా అన్నారు, "మేము హెక్టర్ BLACKSTORM BLACKSTORM ఎడిషన్ ను నేడు పరిచయం చేయడానికి ఉత్సాహంగా ఉన్నాము. ఈ ప్రత్యేకమైన ఎడిషన్స్ మార్కెట్ అభిప్రాయాలు కస్టమర్ల ప్రాధాన్యతలపై బహుళ ఎంపికలతో ఉత్తేజభరితమైన వినూత్న మైన ఉత్పత్తులను వారికి అందచేయడం ద్వారా అందచేయడానికి మా నిబద్ధతను ప్రతిఫలిస్తాయి. BLACKSTORMఎడిషన్ భారతదేశంలో హెక్టర్ యొక్క అయిదేళ్ల విజయవంతమైన ప్రయాణాన్ని సూచిస్తోంది. కాగా అస్టర్ BLACKSTORM విలక్షణమైన ఉత్తమమైన డ్రైవింగ్ అనుభవాలను రూపొందించడంలో తన శ్రేణిలో భారతదేశపు అత్యంత ఆధునిక ఎస్ యువి యొక్క శ్రేణి నుండి ఎంచుకోవడంలో మా మా అంకితభావాన్ని చూపిస్తుంది."ద హెక్టర్ BLACKSTORM తన ఆకర్షణీయమైన టు-టోన్ ఎక్స్ టీరియర్ తో ఆకర్షించడానికి రూపొందించబడింది. ప్రశాంతమైన తెల్లని బాడీ సొగసుదనంతో నాజూకైన బ్లాక్ రూఫ్ తో జత కలిసింది, మొత్తంగా అద్భుతమైన, అభివృద్ధి చెందిన రూపాన్ని రూపొందించింది. డార్క్ బ్రాండ్ లోగో హెక్టర్ చిహ్నం వంటి డార్క్ క్రోమ్ అసెంట్స్, డార్క్ క్రోమ్ అర్గైల్ డైమండ్ మెష్ ఫ్రంట్ గ్రిల్ గ్రిల్ సరౌండ్ ను ప్రేరేపించాయి. వాహనానికి ఫ్రంట్ రియర్ రెండిటిలో డార్క్ క్రోమ్ బంపర్ గార్నిష్, పియానో బ్లాక్ రూఫ్ రైల్స్, టెయిల్ ల్యాంప్స్ లో స్మోక్డ్ బ్లాక్ ఫినిష్, డార్క్ క్రోమ్ టెయిల్ గేట్ గార్నిష్, పియానో బ్లాక్ హెడ్ ల్యాంప్ బీజెల్, డార్క్ క్రోమ్ బాడీ సైడ్ మౌల్డింగ్ వాహనానికి అలంకరణగా నిలిచాయి, ఆధునికత, విలాసం చేర్చాయి. రెడ్ కాలిపర్స్, బయటి డోర్ హ్యాండిల్స్‌లో డార్క్ క్రోమ్ ఇన్ సర్ట్ తో స్పోర్టీ 18 స్పోర్టి ఆల్ బ్లాక్ అల్లాయిస్ సహా బ్లాక్ హైలైట్స్ తో ప్రీమియం రూపం మరింత మెరుగైంది. ఇంకా, కస్టమర్లు ఎలాంటి అదనపు ఖర్చు లేకుండా డీలర్ షిప్ వద్ద SNOWSTORM చిహ్నంను ఏర్పాటు చేసుకోవచ్చు.
దీని ఆకర్షణీయమైన ఎక్స్ టీరియర్ తో పాటు, ఎంజి హెక్టర్ ఫ్రంట్ సీట్స్ పై డిబాసింగ్ తో విలాసవంతమైన ఆల్-బ్లాక్ ఇంటీరియర్స్ తో రూపొందించబడింది. కేబిన్ గన్ మెటల్ అసెంట్స్ తో మరింత మెరుగుపరచబడింది. ఇది ఆధునికత విలాసాన్ని ప్రదర్శిస్తుంది. కన్సోల్ పై గన్ మెటల్ గ్రే ఫినిష్ తో పాటు లోపల డోర్ హ్యాండిల్స్, స్టీరింగ్ వీల్, ఐపీ ఏసి వెంట్స్ గార్నిష్, హెచ్ యు సరౌండ్ గేర్ నాబ్ ఫ్లోర్ కన్సోల్ తో, ఎస్ యువి భారతదేశపు అతి పెద్ద 35.56 సెం.మీ (14 అంగుళాలు) హెచ్ డి పోర్ట్ రైట్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టం డ్యూయల్ పేన్ మనోహరమైన సన్ రూఫ్ తో లభిస్తోంది. SNOWSTORM యాక్ససరీ ప్యాకేజీతో అందించబడుతోంది, ఫాగ్ ల్యాంప్ ఐ షేడో (రెడ్ ఇన్ సర్ట్), ORVM ప్రొటెక్టర్ (రెడ్ ఇన్ సర్ట్), రెడ్ టెయిల్ గేట్ గార్నిష్ ను కలిగి ఉంది.
బ్లాక్ ఇతివృత్తంతో ASTOR BLACKSTORM ఆల్ బ్లాక్ హనీ కూంబ్ నమూనా గ్రిల్, బ్లాక్ ఫినిష్ హెడ్ ల్యాంప్స్, బ్లాక్ ఫినిష్ ఫ్రంట్ - రియర్ బంపర్, రెడ్ ఫ్రంట్ బ్రేక్ కాలిపర్స్ తో బ్లాక్ అల్లాయ్ వీల్స్ తో లభిస్తోంది. గ్లాసీ బ్లాక్ డోర్ ఫినిష్, బ్లాక్ సైడ్ డోర్ క్లాడింగ్ యూరోపియన్ -స్టైల్ లో రూపొందించబడిన BLACKSTORMపూర్తి రూపాన్ని మెరుగుపరిచే బ్లాక్ ఫినిష్ తో రూఫ్ రైల్స్ తో లభిస్తోంది. స్టైలిష్ ఎస్ యువికి దాని ఫ్రంట్ ఫెండర్స్ కుడి, ఎడమల వైపు BLACKSTORM చిహ్నం ఉంది బ్లాక్ లోయర్ రియర్ బంపర్ తో లభిస్తోంది.
MG ASTOR BLACKSTORM రెడ్ స్టిచింగ్ ఫ్రంట్ సీట్ హెడ్ రెస్ట్ పై 'బ్లాక్ స్టార్మ్' రెడ్ ఎంబ్రైడరితో టక్సెడో బ్లాక్ అప్ హోల్ స్టెరిని కలిగి ఉంది. ద సాంగ్రియా రెడ్-థీమ్డ్ ఏసి వెంట్సన్ ఆల్ బ్లాక్ ఫ్లోర్ కన్సోల్, రెడ్ స్టిచింగ్ తో స్టీరింగ్ వీల్ రెడ్ స్టిచెస్ తో డోర్స్ ట్రిమ్స్ ఉత్తమమైన ఆకర్షణీయమైన ఇన్-కాబిన్ వాతావరణాన్ని కలిగిస్తోంది. ప్రీమియం ధ్వని అనుభవం కలిగించడానికి MG ASTOR BLACKSTORM JBL స్పీకర్స్ తో లభిస్తోంది.కంపెనీ వారి అంతర్జాతీయ పోర్ట్ ఫోలియోలో వ్యక్తిగత ఏఐ అసిస్టెంట్ పొందిన మొదటి కారు ఎంజి అస్టర్. అటానమస్ స్థాయి 2 అస్టర్ కు మధ్యస్థ-శ్రేణి రాడార్స్ ఆధునిక డ్రైవర్-అసిస్టెన్స్ సిస్టంస్ యొక్క సీరీస్ ను గ్రహించే బహుళ-లక్ష్యాల కెమేరా ద్వారా మద్దతు చేయబడింది. 2021లో ఆరంభించిన నాటి నుండి, అస్టర్ మా కస్టమర్ల కోసం జీవితాంతం జ్ఞాపకాలను కలిగిస్తోంది. శ్రేణిలో ఉత్తమమైన టెక్ తో, డిజిటల్ కార్ కీ, 49 భద్రత 80 ం BLACKSTORM ఫీచర్లతో ఎంజి అస్టర్ సంతృప్తికరమై డ్రైవింగ్ అనుభవాన్ని అందించే ఆటోమోటివ్ వినూత్నతల కోసం అన్వేషించే టెక్నాలజీని ఇష్టపడే వినియోగదారుల హృదయాలను దోచుకుంది. హెక్టర్ SNOWSTORM అస్టర్ BLACKSTORM లు రెండూ ఎంజి వారి విలక్షణమైన కారు నిర్వహణ ప్రోగ్రాం, MG SHIELD ద్వారా మద్దతు చేయబడింది, దీనిలో 3ం3ం3 ప్యాకేజీ ఉంది:అన్ లిమిటెడ్ కిలోమీటర్లతో మూడేళ్ల వారంటీ, మూడేళ్ల రోడ్ సైడ్ సహాయం, మూడు శ్రమరహితమైన క్రమానుగత సేవలు అందిస్తోంది. అదనంగా, యజమానులు తమ అనుభవాన్ని వారంటీ రోడ్ సైడ్ సహాయాన్ని విస్తరించడానికి ఆప్షన్స్ తో అనుకూలీకరించవచ్చు

## అక్టోబర్‌లో హ్యుందాయ్ 25వేల కోట్ల ఐపీవో!




**న్యూఢిల్లీ- నవభూమి:** హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు లైన్ క్లియరైంది. దాదాపు 3 బిలియన్ డాలర్ల (రూ.25,000 కోట్లు) నిధుల సమీకరణే లక్ష్యంగా వస్తున్న ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) దేశంలోనే అతిపెద్దది కానున్నది. మార్కెట్ రెగ్యులేటర్ సెబీ.. ఈ మెగా ఐపీవోకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తున్నది.
ఈ ఏడాది జూన్‌లో ఐపీవో కోసం సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ)ను హ్యుందాయ్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కాగా, ఇప్పటిదాకా దేశ చరిత్రలో ప్రభుత్వ రంగ జీవిత బీమా దిగ్గజం ఎల్‌ఐసీ ఐపీవోనే అతిపెద్దది. దీని విలువ 2.7 బిలియన్ డాలర్లు. హ్యుందాయ్ పబ్లిక్ ఇష్యూ వస్తే దీన్ని అధిగమించనున్నది.
బ్యాంకుల అక్రమాలపై విచారణ
పలు చిన్నచిన్న ఐపీవోల నిర్వహణలో పాలుపంచుకున్న 6 స్థానిక ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులు అక్రమాలకు పాల్పడినట్టు గుర్తించిన సెబీ.. ఆ వ్యవహారంపై విచారణ చేస్తున్నది. ఆయా ఐపీవోల్లో సేకరించిన నిధుల్లో 1-3 శాతానికి బదులుగా 15 శాతం ఫీజులు ఇవి తీసుకున్నట్టు తెలుస్తున్నది.

## టాటా నెక్సాన్ సీఎన్‌జీ వెర్షన్.. ప్రారంభ ధర రూ.8.99 లక్షలు




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశీయంగా ఎస్‌యూవీలకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని టాటా మోటర్స్ సరికొత్త మాడళ్లను మార్కెట్‌కు పరిచయం చేసింది. నెక్సాన్ విభాగంలోనే సీఎన్‌జీ, సరికొత్త 45 కిలోవాట్ల బ్యాటరీతో నెక్సాన్ ఈవీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నయా ఈవీ వేగవంతంగా చార్జింగ్ అవడమే కాకుండా పలు నూతన ఫీచర్లతో తీర్చిదిద్దిన ఈ మాడల్ రూ.13.99 లక్షల నుంచి రూ.17.19 లక్షల లోపు లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి.
అలాగే టర్బోచార్జర్ సీఎన్‌జీ వాహనం రూ.8.99 లక్షల ప్రారంభ ధరతో లభించనున్నది. దీంతో టాటా నెక్సాన్ అన్ని రకాలు పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ విభాగంలో లభించిన తొలి మాడల్ ఇదే కావడం విశేషం. 45 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈవీ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 350 నుంచి 370 కిలోమీటర్ల వరకు మైలేజీ ఇవ్వనున్నది. ఈ సందర్భంగా టాటా ప్యాసింజర్ విభాగ చీఫ్ కమర్షియల్ అధికారి వివేక్ శ్రీవాత్సవ మాట్లాడుతూ..ఏడేండ్ల క్రితం దేశీయ మార్కెట్లోకి అందుబాటులోకి వచ్చిన నెక్సాన్ ఇప్పటి వరకు ఏడు లక్షల యూనిట్లు అమ్ముడయ్యాయని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ సరికొత్త మాడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు.

# పోకో ఎంఆర్‌పీ క్యాంపెయిన్ ద్వారా ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్‌లో అజేయమైన స్మార్ట్‌ఫోన్ డిస్కౌంట్‌లు




**న్యూఢిల్లీ- నవభూమి:** అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వినియోగదారు టెక్నాలజీ బ్రాండ్ పోకో ఇండియా, దాని అద్భుతమైన ఎంఆర్‌పీ క్యాంపెయిన్‌తో ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్‌ను మరింత ఘనంగా ఆచరించుకునేలా చేసేందుకు సిద్ధమైంది. సంప్రదాయక MRP'కి ఒక ట్విస్ట్‌ను తీసుకువస్తూ, పోకో దాని స్వంత 'మ్యాడ్ రిటైల్ ప్రైస్'ని ప్రారంభించింది. ఈ వినూత్న ప్రయత్నం ద్వారా ప్రీమియం సాంకేతికతను అసాధారణంగా సరసమైన ధరకు అందించే మ్యాడ్ డీల్స్‌ను వినియోగదారులకు అందించడం ద్వారా రిటైల్ ధరల భావనను పునర్నిర్వచించింది. తన అగ్రశ్రేణి పరికరాలపై గణనీయమైన తగ్గింపుతో, పోకో అత్యాధునిక సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండేలా చూస్తోంది. అదనంగా, వినియోగదారులు ఎంచుకున్న బ్యాంక్ ఆఫర్‌లతో తక్షణ పొదుపు ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ సేల్‌ను టెక్ ఔత్సాహికులకు అతిపెద్ద పండుగగా మార్చుతోంది.

POCO F6 5G

పోకో F6 5G, తదుపరి తరం ఏఐ విభాగంలో అత్యంత శక్తివంతమైన ఫోన్ కాగా, స్నాప్‌డ్రాగన్ 8%s% జెన్ 3 ప్రాసెసర్‌ను కలిగి ఉంది. ఇది 50ఎంపి డ్యూయల్ సోనీ %LYT-600 OIS% కెమెరాను కలిగి ఉంది 120%Hz 1.5K% అమోల్డ్ డిస్‌ప్లేను కలిగి ఉంది.

%POCO X6 Pro 5G

%పోకో %X%6 ప్రో 5%G%, 1.4 మిలియన్ అంటుటు స్కోర్‌తో ఈ విభాగంలో అత్యంత శక్తివంతమైన ఫోన్. ఎంకేటీ డైమెన్సిటీ 8300 అల్ట్రాను కలిగి ఉంది. ఇది 6.67" 1.5కె అమోల్డ్ డిస్‌ప్లే ఓఐఎస్‌తో 64ఎంపి ట్రిపుల్ కెమెరాతో లభిస్తుంది.

%POCO X6 5G

పోకో %X6 5G%, స్నాప్‌డ్రాగన్ 7%s% జెన్ 2 చిప్‌సెట్ 1.5%k% 120హెడ్జ్ డిస్‌ప్లేతో సెగ్మెంట్‌లో ఉన్న ఏకైక ఫోన్ కాగా, కార్నింగ్ గొరిల్లా గ్లాస్ విక్టస్, 6.67" 1.5%ఖ% అమోల్డ్ డిస్‌ప్లే ఓఐఎస్‌తో 64ఎంపి ట్రిపుల్ కెమెరాతో లభిస్తుంది.

POCO X6 Neo 5G

పోకో %X%6 నియో 5G, అమోల్డ్ డిస్‌ప్లేతో అత్యంత సరసమైన 5G ఫోన్ కాగా, 7.69మిమీ ఎక్స్‌ట్రా థిన్ బాడీతో వస్తుంది 6.67-అంగుళాల బెజెల్-లెస్ ఫుల్ హెచ్‌డిం డిస్‌ప్లేను అందిస్తుంది. ఫోన్ 3%x% జూమ్‌తో 108ఎంపి కెమెరాను కలిగి ఉంది.

POCO M6 Plus 5G

పోకో %M%6 |Ÿ¢dt 5%G, 3x% ఇన్-సెన్సార్ జూమ్‌తో 108 ఎంపి డ్యూయల్ కెమెరాతో అత్యంత సరసమైన 5%G% ఫోన్. స్నాప్‌డ్రాగన్ 4 జెన్2 ఏఈ చిప్‌సెట్ 6.79" 120హెడ్జ్ డిస్‌ప్లే ఫీచర్లు కలిగి ఉంది.

%POCO M6 5G

పోకో M6 5G%, భారతదేశంలో అత్యంత సరసమైన 5%G% ఫోన్. ఇది ఎంటికే డైమెన్సిటీ 6100ం 5%G% ప్రాసెసర్‌తో లోడ్ చేయబడింది. ఇది 6.74" 90హెడ్జ్ డిస్‌ప్లే ప్రీమియం స్కై డ్యాన్స్ డిజైన్‌ను కలిగి ఉంది.

%POCO C61 5G

%పోకో సి61 5%G% గ్లాస్ బ్యాక్, ఫాస్ట్ సైడ్ ఫింగర్ ప్రింట్ సెన్సార్‌తో కూడిన ప్రీమియం డిజైన్‌ను కలిగి ఉంది. ఇది 90హెడ్జ్ రిఫ్రెష్ రేట్‌తో 6.71" ఎల్‌సిడి డాట్ డ్రాప్ హెచ్‌డిం డిస్‌ప్లే మీడియాటెక్ జి36 చిప్‌సెట్‌తో వస్తుంది.

%POCO C65 5G

పోకో d¾65 5%G%, మీడియాటెక్ హెలియో జి85 చిప్‌సెట్‌ను కలిగి ఉంది 6.74-అంగుళాల హెచ్‌డిం 90హెడ్జ్ డిస్‌ప్లేను కలిగి ఉంది.

పోకో %F6 5G, X6 Pro 5G% %X6 Neo 5G%లు బిగ్ బిలియన్ డేస్ సేల్ సమయంలో కొనుగోలుకు అందుబాటులో ఉండగా, సెప్టెంబరు 26, 2024 నుంచి పోకో %C65 5G, C61 5G, M6 5G, M%6 ప్లస్ 5%G% %X6 5G% అందుబాటులోకి వస్తాయి. ఇప్పుడు వారి ప్రత్యేకమైన BBD ధరలో https://www.flipkart.com/bbd24-pre-tease-poco-ik2df-store%లో వీటిని సొంతం చేసుకోవచ్చు.

## విద్యార్థులకు గేమింగ్ జోన్




**హైదరాబాద్- నవభూమి:** విద్యార్థులకు కృత్రిమ మేధస్సు ఆధారిత గేమింగ్ జోన్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది ఇంటెల్ ఇండియా. విశాల్ పెరిఫెరల్స్‌తో కలిసి ఏర్పాటు చేసిన ఈ గేమింగ్ జోన్‌లో విద్యార్థులు ఉచితంగా వినియోగించుకోవచ్చును.నగరంలో ఏర్పాటు చేసిన తొలి గేమింగ్ జోన్ ఇదే కావడం విశేషం. విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో అత్యాధునిక స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ కంప్యూటింగ్ టూల్స్‌తోపాటు ప్రోగ్రామింగ్, ఏఐ డెవలప్‌మెంట్, గేమింగ్ రంగాలకు చెందిన విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంచుకునేందుకు దోహదపడుతుందన్నారు.

## హెల్త్ ఇన్సూరెన్స్ సరే.. క్రిటికల్ ఇల్‌నెస్ ఇన్సూరెన్స్ గురించి తెలుసా?

**హైదరాబాద్- నవభూమి:** ఇటీవల అనేక మందిలో తమ ఆరోగ్యంపై స్పృహ పెరిగింది. హెల్త్ ఇన్సూరెన్స్ కూడా తీసుకుంటున్నారు. అయితే, చాలా మంది హెల్త్ ఇన్సూరెన్స్ ఒక్కటే తమకు కావాల్సిన ఆర్థిక భద్రత కల్పిస్తుందని అనుకుంటారు. ఈ ఆలోచన పొరపాటని నిపుణులు చెబుతున్నారు. కొన్ని రకాల వ్యాధులతో జీవితం మొత్తం మారిపోతుందని, అలాంటి సందర్భాల్లో హెల్త్ ఇన్సూరెన్స్‌తో కలగని ఊరట క్రిటికల్ ఇల్‌నెస్ ఇన్సూరెన్స్‌తో లభిస్తుందని చెబుతున్నారు .ఉదాహరణకు ఓ వ్యక్తికి క్యాన్సర్ వంటి ప్రాంతక వ్యాధి బారిన పడ్డాడని అనుకుందాం. ఈ వ్యాధితో అతడి జీవితమే మారిపోతుంది. ఆసుపత్రుల ఖర్చులకు తోడు అతడు వృత్తి వ్యాపారాలు కొనసాగించే పరిస్థితి ఉండకపోవచ్చు. కుటుంబానికి అతడి సంపాదనే ఆధారమైతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతుంది. రోజువారి ఖర్చులకు కూడా డబ్బులు చాలక విలవిల్లాడవచ్చు. ఇలాంటి సందర్భాల్లో క్రిటికల్ ఇల్‌నెస్ ఇన్సూరెన్స్ అండగా నిలుస్తుందని నిపుణులు చెబుతున్నారు.దీర్ఘకాలిక, లేదా ప్రాణాంతక వ్యాధుల బారినపడ్డప్పుడు ఏకమొత్తంగా క్రిటికల్ ఇల్‌నెస్ ఇన్సూరెన్స్ మొత్తం అందుతుందని, ఈ మొత్తాన్ని అవసరాలకు తగినట్టు వాడుకుంటూ వ్యాధికి ట్రీట్‌మెంటు తీసుకోవచ్చని చెబుతున్నారు. ఆదాయం గురించి చింత లేకుండా వ్యాధికి తగినట్టు జీవనశైలిలో మార్పులు చేసుకోవచ్చని చెబుతున్నారు. వృత్తి వ్యాపారాలను నిశ్చితంగా పక్కనపెట్టి ఆరోగ్యంపై దృష్టిపెట్టొచ్చని చెబుతున్నారు.స్ట్రోక్, క్యాన్సర్, హృద్రోగాలు వంటివి తలెత్తినప్పుడు ఈ ఇన్సూరెన్స్ మొత్తం కచ్చితంగా ఆదుకుంటుందనేది నిపుణుల అభిప్రాయం. హెల్త్ ఇన్సూరెన్స్‌లో కవర్ కాని అనేక అవసరాలు ఈ బీమాతో తీరుతాయి. రోగాలతో కలిగే దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఆర్థిక అవసరాలన్నీ తీర్చుకోవచ్చు. ప్రస్తుతం చాలా మంది క్రిటికల్ ఇల్‌నెస్ ఇన్సూరెన్స్‌ను సాధారణ ఆరోగ్య బీమాకు యాడాన్‌గా తీసుకుంటున్నారు.

## హైదరాబాద్‌లో ఇంటెల్ ఏఐ, గేమింగ్ జోన్

**హైదరాబాద్- నవభూమి:** అంతర్జాతీయ టెక్ దిగ్గజం ఇంటెల్ హైదరాబాద్‌లో తొలి ఏఐ, గేమింగ్ జోన్‌ను ప్రారంభించింది. విశాల్ పెరిఫెరల్స్ భాగస్వామ్యంతో ఈ జోన్‌ను ప్రారంభించినట్లు ఇంటెల్ డైరెక్టర్, హెడ్ సిస్టమ్స్ రాహుల్ మల్హోత్రా, సీనియర్ మేనేజర్ అరుణ్ రాఘవన్ తెలిపారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఈ జోన్‌ను డిజైన్ చేసినట్లు విశాల్ పెరిఫెరల్స్ డైరెక్టర్ విశాల్ హిసారియా పేర్కొన్నారు.
ఇంటెల్‌కు చెందిన కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీలను వినియోగించటంతో పాటు ఆసక్తి కలిగిన విద్యార్థులకు ప్రోగ్రామింగ్, ఏఐ డెవలప్‌మెంట్, గేమింగ్‌లో తమ నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు తోడ్పాటునందించనున్నట్లు విశాల్ తెలిపారు. ఈ ఇంటెల్ ఏఐ, గేమింగ్ జోన్‌ను విద్యార్థులు పూర్తిగా ఉచితంగా ఉపయోగించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. కాగా హైదరాబాద్‌లో రెండో గేమింగ్ జోన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధర.. వెండి రేటు మాత్రం..



**న్యూఢిల్లీ- నవభూమి:** ఇటీవల బంగారం ధర పెరిగింది. దీంతో బంగారం ధరలో తగ్గుదల అనేది లేకుండా స్వల్ప హెచ్చుదల మాత్రం స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో తులం బంగారం ధర మళ్లీ రూ. 76 వేల మార్క్‌ను దాటి పరుగులు పెడుతుంది. ఇక బుధవారం అంటే నేడు (25-09-2024) దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఒక్కసారి పరిశీలిద్దాం..
హైదరాబాద్‌లో 10 గ్రాముల బంగారం ధర 24 క్యారెట్లు రూ. 76,360కు చేరింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ. 70,000గా ఉంది. ఇక విజయవాడలో 10 గ్రాముల బంగారం ధర 24 క్యారెట్లు రూ. 76,360కు చేరింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ. 70,000గా ఉంది. అంటే తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఒకేలా ఉన్నాయని స్పష్టమవుతుంది. ఇక దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లో కిలో వెండి ధరలు దాదాపు ఒకేలా ఉండడం గమనార్హం.

ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్) (22 క్యారెట్)
ఢిల్లీలో రూ. 76,510, రూ.70,150
హైదరాబాద్‌లో రూ. 76,360, రూ. 70,000
విజయవాడలో రూ. 76,360, రూ. 70,000
ముంబైలో రూ. 76,360, రూ. 70,000
వడోదరలో రూ. 76,410, రూ. 70,050
పూణేలో రూ. 76,360, రూ. 70,000
కోల్‌కతాలో రూ. 76,360, రూ. 70,000
చెన్నైలో రూ. 76,510, రూ. 70,150
కేరళలో రూ. 76,360, రూ. 70,000
బెంగళూరులో రూ. 76,410, రూ. 70,050

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలో)
హైదరాబాద్‌లో రూ. 97,900
విజయవాడలో రూ. 97,900
ఢిల్లీలో రూ. 92,900
చెన్నైలో రూ. 97,900
కేరళలో రూ. 97,900
ముంబైలో రూ. 92,800
బెంగళూరులో రూ. 87,100
నోయిడాలో రూ. 92900
కోల్‌కతాలో రూ. 92,800
ఇండోర్‌లో రూ రూ. 92,900
అహ్మదాబాద్‌లో రూ. 92,900
వడోదరలో రూ. 92,900
జైపూర్‌లో రూ. 92,900

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
7 హైదరాబాద్ గురువారం 26। సెప్టెంబర్। 2024






## కక్ష్యలోకి 5 శాటిలైట్లను పంపిన చైనా రాకెట్

**బీజింగ్: నవభూమి:** కమర్షియల్ రాకెట్ లిజియన్-1ను ఇవాళ చైనా ప్రయోగించింది. ఆ రాకెట్ ద్వారా అయిదు ఉపగ్రహాలను తీసుకెళ్లారు. నిర్దేశిత కక్ష్యలో ఆ శాటిలైట్లను రిలీజ్ చేసినట్లు తెలుస్తోంది. లిజియన్-1 రాకెట్‌ను సీఏఎస్ స్పేస్ అభివృద్ధి చేసింది. ఇవాళ ఉదయం 7.33 నిమిషాలకు ఈ పరీక్ష జరిగింది. జిక్వాన్ శాటిలైట్ లాంచ్ సెంటర్ నుంచి ప్రయోగం సాగింది. అయిదు ఉపగ్రహాల్లో.. రెండు ఎయిర్‌శాట్ కంపెనీ ఉపగ్రహాలు ఉన్నాయి. జిలిన్-1 ఎస్ఏఆర్01ఏ, యున్యావో-1 శాలిలైట్లను ల్యాండ్ సర్వే, వాతావరణ స్టడీ కోసం వాడనున్నారు. లిజియాన్1 తరహా రాకెట్లను చైనా ప్రయోగించడం ఇది నాలుగవ సారి. 2022 జూలైలో తొలిసారి జలిజియన్ రాకెట్‌ను ప్రయోగించారు. ఇప్పటి వరకు ఆ రాకెట్ల ద్వారా 42 శాలిటైల్లను పంపారు. వాటి ద్వారా 4 టన్నుల బరువైన పేలోడ్స్ కూడా మోసుకెళ్లారు.

## సూసైడ్ క్యాప్సుల్ సాయంతో వ్యక్తి మృతి... స్విస్ పోలీస్ సీరియస్!



**న్యూఢిల్లీ- నవభూమి:** ఈ ఏడాది జూలై ఆ ప్రాంతంలో అసిస్టెడ్ డైయింగ్ కోసం వాదించే ఓ సమూహం.. స్విట్జర్లాండ్ లో తొలిసారిగా పోర్టబిల్ సూసైడ్ పాడ్ ను ఉపయోగించవచ్చని ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనివల్ల వైద్య పర్యవేక్షణ లేకుండానే తమ జీవితాలను ప్రశాంతంగా, నిమిషంలోపు ముగించొచ్చని స్విస్ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే ఈ ఆలోచన తీవ్ర విమర్శలను ఎదుర్కోంది. సార్కో క్యాప్సుల్ అని పిలవబడే బాక్స్ లోపల పడుకుని బటన్ నొక్కితే నైట్రోజన్ గ్యాస్ విడుదలయ్యి ఆ వ్యక్తి ఒక్క నిమిషంలోనే చనిపోతారు! దీన్ని ఉపయోగించడానికి 20 డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని కథనాలొచ్చాయి. అయితే... తాజాగా ఈ బాక్స్ సాయంతో ఓ వ్యక్తి మరణించాడని అంటున్నారు. సూసైడ్ క్యాప్సుల్ సాయంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడని.. ఈ సమయంలో అతడికి కొంతమంది సహకరించారనే అనుమానంతో స్విట్జర్లాండ్ పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుని, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని తాము సీరియస్ గా పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారని అంటున్నారు. మేరీషాజన్ అటవీ ప్రాంతంలోని ఓ ఇంటిలో కొంతమంది వ్యక్తుల సాయంతో ఈ సార్కో ద్వారా ఆత్మహత్య జరిగినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు రంగంలోకి దిగారని అంటున్నారు. ఈ సమయంలో సదరు వ్యక్తి ఆత్మ హత్యకు ప్రేరేపించారని, సహకరించారనే అనుమానంతోనే పలువురిని అదుపులోకి తీసుకున్నారని అంటున్నారు.


## త్వరలో మంత్రివర్గంలో మార్పులు..

**న్యూఢిల్లీ- నవభూమి:** త్వర లోనే మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయని ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. మంగళ వారం ఉదయం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొళత్తూరు శాసన సభ నియోజకవర్గంలో కార్పొరేషన్, సీఎండీఏ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మీడియాతో మాట్లాడుతూ... మంత్రివర్గంలో తప్పకుండా మార్పులు జరుగుతాయని, అవి ఎవరూ నిరాశచెందేలా ఉండవని స్పష్టం చేశారు. మంత్రి ఉదయనిధికి డిప్యూటీ సీఎం కావటం ఖాయమంటూ మంత్రి వర్గ సహచరులు, పార్టీ నేతలు పదేపదే చెబుతున్న విషయాన్ని విలేఖరుల ఆయన దృష్టికి తీసుకెళ్లగా అందరూ ఆశించే విధంగానే మంత్రివర్గ మార్పులు జరుగుతాయంటూ, నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. ఈశాన్య రుతుపవన ప్రభావిత వర్షాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మురుగానందం జిల్లా కలెక్టర్లతో తరచూ వర్షం, వరద ముందస్తు జాగ్రతల విషయమై చర్చలు జరుపుతున్నారని, పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. తనను శాసనసభ్యుడిగా ఎన్నుకున్న కొళత్తూరు ప్రజలు ఎల్లప్పుడూ తనపట్ల ఆదరాభిమానాలను ప్రదర్శిస్తున్నారని, అందుకే తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నానన్నారు. అమెరికా పర్యటన సందర్భంగా విదేశీ పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రధాన ప్రతిపక్ష నేత ఈపీఎస్ డిమాండ్ చేయడంపై ఆయన స్పందిస్తూ ఈ విషయమై పరిశ్రమల శాఖ మంత్రి టీఆర్‌బీ రాజా సమగ్రమైన వివరాలతో ప్రకటన చేశారని తెలిపారు. అన్నాడీఎంకే ప్రభుత్వ హయాంలో విదేశీ పెట్టుబడుల సమీకరణ ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలిసేందేనని ఆయన ఎద్దేవా చేశారు.



## విడతల వారీగా మద్యం దుకాణాల మూసివేత

**చెన్నై-నవభూమి:** రాష్ట్రంలో విడతల వారీగా మద్యందుకాణాలు మూసివే సేలా చర్యలు చేపట్టనున్నామని గృహవసతి, ఎక్సైజ్ శాఖ మంత్రి ఎస్. ముత్తుస్వామి తెలిపారు. మూసివేయనున్న టాస్మాక్ మద్యం దుకాణాల వివరాలు సేకరిస్తున్నామని, త్వరలో ఆ దుకాణాల జాబితా విడుదల చేస్తామని తెలిపారు. ఈరోడ్ ముత్తపాళయం సమీపంలోని పెరుంపల్లం కాలువ పూడికతీత పనులను మంత్రి ముత్తుస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ... టాస్మాక్ దుకాణాలు మూసివేసియడంపై తమకెలాంటి సూత్రప్రాయమైన విభేదాలు లేవన్నారు. ఒకేరోజు మద్యం దుకాణాలు మూసివేస్తే ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.



ఒక ప్రాంతంలో మద్యం దుకాణం మూసేస్తే, అక్కడ ఏదైనా తప్పు జరుగుతుందా అనే విషయం పరిశీలించాల్సి ఉంటుందన్నారు. మద్యం దుకాణాలు మూసేస్తే ఆ ప్రాంతంలోని మద్యం ప్రియులు ప్రశాంతంగా ఉంటారని ఖచ్చితంగా చెప్పలేమన్నారు. మద్యం దుకాణాలు మూసే సమయంలో, వారిని ఆ అలవాటు నుండి దూరం చేసేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టాస్మాక్ దుకాణాలపై సర్వే చేస్తే, విక్రయాలు పెంచడమ కోసమేనని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.

### పిడుగులపై 'దామిని' ముందస్తు హెచ్చరికలు..

# ఈ యాప్ గురించి మీకు తెలుసా..?






**న్యూఢిల్లీ- నవభూమి:** సహజంగా తుఫాన్లు, భూకంపాలు, భారీ వర్షాలు, వరదలు, గాలిదుమారాలు, వడగాలులను ప్రకృతి విపత్తులుగా పరిగణిస్తుంటాం. పిడుగును (%శ్రీఅస్త్రష్ట్రఅఅఅస్త్ర%) ప్రకృతి విపత్తుగా ఎవరూ భావించరు. కానీ, అన్నింటికంటే పిడుగే అత్యంత ప్రమాదకారిగా ఎన్నోసార్లు నిరూపితమైంది. ప్రకృతి వైపరీత్యాల ద్వారా దేశంలో సంభవించే అత్యధిక మరణాలకు పిడుగులే కారణం..! భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గణాంకాల ప్రకారం పిడుగులతో ఏటా దేశం లో 2,500కు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. వర్షాలు పడుతున్న సమయంలో పిడుగులు పడడం సహజం. అయితే ఇవి ఎక్కడ, ఎప్పుడు పడతాయో చెప్పడం అసాధ్యం. దాంతో చాలా మంది వీటి బారిన పడి ప్రాణాలు కోల్పోతుంటారు. అయితే, చాలా మందికి తెలియని విషయమేమిటంటే.. పిడుగు వంటి విపత్కర పరిస్థితుల గురించి ముందుగానే సమాచారం తెలుసుకొని ప్రాణాలు కాపాడుకోవచ్చు. పిడుగులను ముందుగానే గుర్తించి హెచ్చరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించింది. 'దామిని లైటింగ్ అలర్ట్' అనే పేరుతో ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. మీ మొబైల్లో ఈ యాప్ ఉన్నట్లయితే అరగంట ముందుగానే మీ ప్రాంతంలో పిడుగు పడుతుందా? లేదా? అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. దీనిని 2020లో కేంద్ర భూవిజ్ఞాన శాఖ కింద పనిచేసే 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మీటియరాలజీ (ఐఐటీఎం)' రూపొందించింది. ఇది యూజర్ ఫ్రెండ్లీ యాప్. దామి ని లైటింగ్ అలర్ట్ అనే ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. జీపీఎస్ లొకేషన్ తెలుసుకునేందుకు యాప్‌కు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. జీపీఎస్ లొకేషన్ ఆధారంగా 20 నుంచి 40 కిలోమీటర్ల పరిధిలో పిడుగుల గురించి ఈ యాప్ ముందుగానే హెచ్చరిస్తుంది. వాతావరణ పరిస్థితులకు తగ్గట్టుగా ఇది అలర్ట్ ఇస్తుంటుంది. చదువుకోని వారికి కూడా ఈ యాప్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అలర్ట్ సౌండ్ ద్వారా విపత్తును ముందుగానే పసిగట్టొచ్చు. అంతేకాదు పిడుగులు పడే ప్రాంతంలో ఉన్నప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కూడా తెలియజేస్తుంది.

**ఈ యాప్?ను ఎలా యూజ్ చేయాలంటే..?**

ముందుగా మీ మొబైల్?ఫోన్లో గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్‌లోకి వెళ్లి.. అనే యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

యాప్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత మీ పేరు, మొబైల్ నంబర్, అడ్రస్, పిన్ కోడ్ వంటి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలి.

మీ జీపీఎస్ లొకేషన్ తెలుసుకోవడం కోసం యాప్‌కు పర్మిషన్ ఇవ్వాలి.

ఆ విధంగా మీరు వివరాలు అందించాక యాప్‌లో మీరు ఉన్న ప్రాంత చుట్టూ 40 కిలోమీటర్ల పరిధిలో ఒక సర్కిల్ కనిపిస్తోంది.

అలాగే మీ ప్రాంతంలో పిడుగు పడే అవకాశం ఉందో లేదో తెలుసుకోవడానికి మూడు రంగులను ఐడెంటిఫికేషన్ కలర్స్? కింద చూపిస్తుంది. వాటి ఆధారంగా ఈ యాప్ మీరు ఉన్న చోట పిడుగు పడే ఛాన్స్ ఉంటే ముందే హెచ్చరిస్తోంది.

రెడ్ కలర్ : మీరు ఉన్న ప్రాంతంలో మరో 7 నిమిషాల్లో పిడుగు పడే అవకాశం ఉంటే ఆ సర్కిల్ ఎరుపు రంగులోకి మారుతుంది.

ఎల్లో కలర్ : మరో 10-15 నిమిషాల్లో పిడుగు పడే ఛాన్స్ ఉంటే యాప్‌లోని సర్కిల్ పసుపు కలర్‌లోకి ఛేంజ్ అవుతుందట.

బ్లూ కలర్ : 18-25 నిమిషాల్లో పిడుగు పడే ఛాన్స్ ఉంటే ఆ సర్కిల్ బ్లూ కలర్‌లోకి మారిపోతుంది.

గ్రామాల్లోనే మరణాలు ఎక్కువ

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) నివేదిక ప్రకారం.. పిడుగుల కారణంగా దేశవ్యాప్తంగా ఏటా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2020లో 2,862 మంది, 2021లో 2,880 మంది, 2022లో 2,887 మంది మరణించారు. గ్రామాల్లోనే 95-96 శాతం పిడుగుపాటు మరణాలు సంభవిస్తున్నాయి. అమెరికా వంటి దేశాలతో పోల్చితే మన దేశంలో పిడుగుపాటు మరణాలు చాలా ఎక్కువ. అమెరికాలో ఏటా సరాసరి 20 మరణాలు సంభవిస్తున్నాయి. 2006 నుంచి 2021 వరకు ఆ దేశంలో 444 మంది పిడుగులతో చనిపోయారు.

మన దేశంలో 1967 నుంచి 2019 వరకు లక్ష మంది పిడుగుపాటుకు గురై మరణించారు. ఇది 52 ఏళ్లలో ప్రకృతి వైపరీత్యాలతో సంభవించిన మరణాల్లో దాదాపు 33 శాతం..! అలాగే వరదల కారణంగా సంభవించిన మరణాలకంటే రెండింతలు ఎక్కువ..! ఐఎండీ గణాంకాల మేరకు ఈశాన్య రాష్ట్రాల్లో అత్యధికంగా పిడుగులు పడుతున్నాయి. కానీ, మధ్యభారతంలోనే పిడుగుపాటు మరణాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. జూలైలో ఉత్తరప్రదేశ్ పిడుగులతో దద్దరిల్లిపోయింది. జూన్, జూలైలో బీహార్‌లో ఏకంగా 50 మంది దాకా మృత్యువాతపడ్డారు. ఆ రెండు రాష్ట్రాల్లో నెల వ్యవధిలోనే పిడుగుల కారణంగా సంభవించిన మరణాలు వందకు పైనే ఉన్నాయి. 2019 నుంచి దేశంలో పిడుగుపాటు మరణాలు 20 నుంచి 35 శాతం మేర పెరిగినట్టు ఐఎండీ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. కానీ వీటిని ప్రమాదవశాత్తు సంభవించిన మరణాలుగానే కేంద్ర ప్రభుత్వం పరిగణిస్తుండటం గమనార్హం.

## కొద్ది క్షణాల్లో విమానం టేకాఫ్.. ఇంతలో ఒక్కసారిగా పొగలు

**చెన్నై:- నవభూమి:** దుబాయ్ కి వెళ్లే ఎమిరేట్స్ విమానానికి కి పెను ప్రమాదం తప్పింది. చెన్నై విమానాశ్రయంలో మంగళవారం రాత్రి ఎమిరేట్స్ ఫ్లైట్ EK547 టేకాఫ్‌కు సిద్ధమవుతున్న సమయంలో ఇంజన్ కంపార్ట్‌మెంట్ నుంచి తెల్లటి పొగలు రావడంతో భయాందోళనలు నెలకొన్నాయి. వెంటనే అప్రమత్తమైన ఎయిర్‌పోర్ట్ సిబ్బంది మంటలను అదుపు చేశాయి. ప్రయాణికులు ఇంకా విమానం ఎక్కక ముందే ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటన వివరాల ప్రకారం, ఎమిరేట్స్ విమానం దుబాయ్ వెళ్లేందుకు చెన్నైలోని ఇంటర్నేషన్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై సిద్ధంగా ఉంది. గ్రౌండ్ స్టాఫ్ విమానంలో ఇంధనం నింపిన అనంతరం పైలట్ విమానం ఇంజన్ స్టార్ట్ చేయగానే విమానం వెనుక భాగం నుంచి తెల్లటి పొగలు బయటకు వచ్చాయి. గ్రౌండ్ స్టాఫ్ వెంటనే పైలట్లను అప్రమత్తం చేయడంతో పైలట్లు ఇంజన్‌ను ఆపేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా వెంటనే అగ్నిమాపక శకటాలను రంగంలోకి దింపారు. సుమారు 300 మంది ప్రయాణికులు ఈ విమానంలో బయలుదేరాల్సి ఉంది. అయితే బోర్డింగ్‌కు ముందే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనతో రాత్రి 10 గంటలకు బయలు దేరాల్సిన విమానం రెండు గంటలకు పైగా ఆలస్యమై 12.30 గంటల ప్రాంతంలో బయలుదేరింది. ఈ ఘటనపై సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) దర్యాప్తునకు ఆదేశించింది.

అసౌకర్యానికి క్షమాపణలు

సాంకేతిక లోపం కారణంగా చెన్నై నుంచి దుబాయ్‌కు వెళ్లాల్సిన విమానం ఆలస్యంగా వెళ్లినట్టు ఎమిరేట్స్ యాజమాన్యం తెలిపింది. తనిఖీల అనంతరం టేకాఫ్‌కు అనుమతించామని, ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతకు తమ ఎయిర్‌లైన్స్ మొదటి ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొంది.

### తెలుగు రాష్ట్రాల్లో కుంభవృష్టికి

# అసలు కారణం ఇదే!



**న్యూఢిల్లీ- నవభూమి:** ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో విజయవాడ, తెలంగాణలో ఖమ్మం నగరాల్లో భారీ జడివానలు ప్రజలను అల్లకల్లోలం చేసిన సంగతి తెలిసిందే, ఓవైపు భారీ కుంభవృష్టితో కురిసిన వర్షాలకు తోడు వరదలు కూడా తోడవడంతో భారీగా ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవించాయి. ఈ భారీ కుంభవృష్టి కురియడానికి కారణాలను శాస్త్రవేత్తలు విశ్లేషిసు న్నారు. ఈ క్రమంలో అనేక ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. బంగాళాఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాలే ఈ భారీ వర్షాలకు కారణమని చెబుతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఏకంగా 8 అల్పపీడనాలు బంగాళాఖాతంలో ఏర్పడ్డాయని గుర్తుచేస్తున్నారు. అందులోనూ ఈ వర్షాకాలం మొదలయ్యాకే జూన్ 28, జూలై 15, జూలై 19, సెప్టెంబర్ 5, 13, 23 తేదీల్లో వెంటవెంటనే 8 అల్పపీడనాలు ఏర్పడ్డాయి. వీటి ప్రభావంతో బంగాళాఖాతం తీర ప్రాంతాలతోపాటు మధ్యలో ఉన్న ప్రాంతాలు కూడా భారీ వర్షాలకు అతలాకుతలమయ్యాయి. వాతావరణ మార్పులు, భూతాపం (భూమి వేడెక్కడం) వంటి పరిణామాలు భారీ కుంభవృష్టికి కారణమవుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూతాపం వల్ల ఫసిఫిక్ మహాసముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం, హిందూ మహాసముద్రం వేడెక్కుతున్నాయని స్పష్టం చేస్తున్నారు. దీంతో వాతావరణంలో అసాధారణ మార్పులు సంభవిస్తున్నాయని.. భారీ వర్షాలు పడుతున్నాయని విశ్లేషిస్తున్నారు. వాస్తవానికి వర్షా కాలంలో, రుతుపవ నాల సమయంలో భారీ వర్షాలు సహజమే అయినప్పటికీ ఏదో ప్రకృతి పగబట్టినట్టుగా ఈ స్థాయిలో వర్షాలు పడటం అనేది అసాధారణమేనని చెబుతున్నారు. అలాగే బంగాళాఖాతంలో గతంలో ఎప్పుడూ లేని రీతిలో అల్పపీడనాలు వెంటవెంటనే ఏర్పడటం, అవి తీవ్ర రూపం దాల్చి వాయుగుండంగా, తుపాన్లుగా, తీవ్ర తుపాన్లుగా మారడం కూడా అసాధారణమేనని పేర్కొంటున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న లానినో ప్రభావంతో బంగాళాఖాతంలో ఏర్పడుతున్న అల్పపీడనాలు తీవ్ర తుఫాన్లుగా మారుతున్నాయని అంటున్నారు. భూతాపం, వాతావరణ మార్పుల ప్రభావంతోనే ఉత్తర భారతదేశంలోనూ బీభత్సంగా వర్షాలు పడుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తీర ప్రాంతం మాత్రమే కాకుండా మధ్య భారతదేశం, ఉత్తర భారతదేశంలో భారీ వర్షాలకు, కుంభవృష్టికి పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడుతున్న తుపాన్లు కారణమని చెబుతున్నారు. ఈ తుపాన్లు వియత్నాం, కంబోడియా, థాయ్‌లాండ్ మీదుగా పయనించి బలహీనపడుతున్నాయని వివరిస్తున్నారు. మళ్లీ బంగాళాఖాతంలోకి ప్రవేశించి మళ్లీ తీవ్రరూపం దాల్చుతున్నాయని విశ్లేషిస్తున్నారు. ఈ నేపథ్యంలో బంగాళాఖాతంలో ఈ జూన్ నుంచి సెప్టెంబర్ వరకు ఏర్పడ్డ ఎనిమిది అల్పపీడనాల్లో ఐదు వాయుగుండాలుగా మారి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ వర్షాలకు కారణమ య్యాయని చెబుతున్నారు. తీరాలు కోతకు గురికావడంతో తుపాన్ తీరాన్ని తాకే ప్రాంతాలు మారిపోతున్నాయని అంటున్నారు. భూతాపం, తీరం కోత కారణంగా భవిష్యత్తులో తుపాన్ల ఉధృతి మరింత పెరగవచ్చని చెబుతున్నారు. ఏప్రిల్-జులై, అక్టోబరు-నవంబరు సీజన్లలోనూ తుపాన్లు ఎక్కువగా ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాల ఆరంభం అయ్యే జూన్, జులై నెలల్లోనే తుపాన్లు చెలరేగే అవకాశాన్ని కొట్టిపారేయలేమంటున్నారు.

## హెూటళ్లలో యజమానుల పేర్లు ప్రదర్శించాలి



**న్యూఢిల్లీ- నవభూమి:** తిరుపతి వెంకన్న ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాలు తమదైన శైలిలో స్పందిస్తున్నాయి. ఇప్పటికే ఒడిశాలోని పూరీ జగన్నాథ స్వామి ప్రసాదానికి వినియోగిస్తున్న నెయ్యి నాణ్యతను పరీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని ఆధ్యాత్మిక పట్టణాలు మధుర, బృందావన్‌లోని స్వీట్ దుకాణాలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి.. స్వీట్ శాంపిళ్లను పరీక్షించేందుకు ల్యాబ్‌లకు పంపారు. అలాంటి వేళ హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా హెూటళ్లు, తినుబండారాల విక్రయశాలల్లో యజమాని పేరు, ఫోన్ నెంబర్‌తోపాటు అతడి చిరునామా.. తప్పని సరిగా కస్టమర్లకు కనిపించేలా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సిమ్లాలో జరిగిన రాష్ట్ర పట్టణాభివృద్ధి, మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తరహాలోనే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం గతంలో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆహార నియంత్రణ చట్టాలను పటిష్టం చేస్తున్న విషయం విధితమే.

## మేం డేటింగ్ చేయడం లేదు: ఎలన్ మస్క్



Image credit: x.com/teslaownersSV

**న్యూయార్క్: - నవభూమి:** బిలియనీర్ ఎలన్ మస్క్‌తో ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ దిగిన ఫోటో ఒకటి వైరల్ అయ్యింది. దీంతో ఆ ఫోటోపై సోషల్ మీడియాలో రూమర్లు గుప్పుమన్నాయి. ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నట్లు కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో మస్క్ తన ఎక్స్ అకౌంట్‌లో స్పందించారు. తమ మధ్య డేటింగ్ జరగడం లేదంటూ ఆయన పోస్టు చేశారు.

కొన్ని రోజుల క్రితం న్యూయార్క్‌లో అవార్డు సెర్మనీ జరిగింది. అట్లాంటిక్ కౌన్సిల్ గ్లోబల్ సిటిజన్ అవార్డును మెలోనీకి అందజేశారు. ఇటలీ ప్రధానికి అవార్డును అందజేయడం గర్వంగా భావిస్తున్నట్లు మస్క్ అన్నారు. కనిపించే అందం కన్నా..ఆమె మనసు మరింత అందమైందని ఆయన ఆ అవార్డు కార్యక్రమంలో పేర్కొన్నారు. నిజమైన, వాస్తవమైన, నమ్మకమైన వ్యక్తి మెలోనీ అంటూ మస్క్ ప్రశంసలు కురిపించారు. జార్జియా మెలోనీని ఇష్టపడుతానని, ప్రధానిగా ఇటలీ కోసం ఆమె ఎంతో చేశారన్నారు. రాజకీయాల్లో నమ్మకమైన, విశ్వసనీయమైన వ్యక్తులు తక్కువే అన్నారు. తమ మధ్య డేటింగ్ జరగడం లేదని మస్క్ చేసిన పోస్టుకు.. మెలోనీ కూడా తన ఎక్స్ అకౌంట్‌లో థ్యాంక్స్ తెలిపారు.

## కమలా హారిస్ ప్రచార కార్యాలయంపై కాల్పులు..

### ఆందోళన కలిగిస్తున్న వరుస దాడి ఘటనలు



**అమెరికా- నవభూమి:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు మరో 43 రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో ప్రధాన అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్ కమలా హారిస్ తమ ప్రచార జోరు పెంచారు. అయితే, ఈ ఎన్నికల వేళ అభ్యర్థులపై వరుస దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్‌పై ఇప్పటికే రెండు సార్లు దాడి జరగ్గా.. తాజాగా కమలా హారిస్ ను దుండగులు టార్గెట్ చేశారు. కమలా హారిస్ ప్రచార కార్యాలయంపై తుపాకులతో దాడి చేశారు. అరిజోనా లోని డెమొక్రటిక్ పార్టీ సమన్వయ ప్రచార కార్యాలయంపై గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి కాల్పులు జరిపారు. అప్రమత్తమైన కార్యాలయంలోని సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన అరిజోనా పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ఈ కాల్పుల ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం సంభవించలేదు.

## లెబనాన్ జర్నలిస్టు ఇంటిపై పడ్డ మిస్సైల్..



**న్యూఢిల్లీ- నవభూమి:** లెబనాన్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఓ జర్నలిస్టు లైవ్ టీవీలో ఇంటర్వ్యూ ఇస్తున్న సమయంలో ఓ మిస్సైల్ వచ్చి అతని ఇంటిపై పడింది. ఆ సమయంలో జర్నలిస్టు ఫాది బౌదయా వెనుక ఉన్న నిర్మాణ భాగం కూలిపోయింది. మిరాయా ఇంటర్నేషనల్ నెట్వర్క్ ఎడిటర్ అయిన ఫాది బౌదయా ఒక్కసారి కిందపడిపోయాడు. స్క్రీన్ కూడా అటూఇటూ ఊగిపోయింది. ఇంటిపై మిస్సైల్ పడిన క్షణం.. ఆ లైవ్ టీవీలో కవర్ అయ్యింది. ప్రస్తుతం ఆ ఫూటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. వార్తలు చదువుతున్న బౌదయా ఒక్కసారిగా మూగబోయాడు. పేలుడుతో పాటు అతను కూడా గట్టిగా అరిచాడు. ఈ ఘటనలో అతనికి స్వల్ప గాయాలయ్యాయి.

### కిమ్ వదిలిన చెత్త బెలూన్ల కారణంగా..


## సియోల్‌లో మూతపడుతున్న ఎయిర్‌పోర్ట్‌లు





**న్యూఢిల్లీ- నవభూమి:** ఉత్తర దక్షిణ కొరియాల మధ్య బెలూన్ వార్ కొనసాగుతోంది. పొరుగున ఉన్న దక్షిణ కొరియా )పై ఉత్తర కొరియా వరుసగా 'చెత్త' దాడికి పాల్పడుతున్న విషయం తెలిసిందే. పెద్దఎత్తున చెత్త, ఇతర విసర్జకాలతో ఉన్న మూటలతో కూడిన బెలూన్లను సరిహద్దు వెంబడి ఎగురవేసి దక్షిణ కొరియా గగనతలంలోకి పంపుతోంది. జూన్ 1వ తేదీ నుంచి ఇప్పటి వరకూ పలు మార్లు ఈ బెలూన్లను దక్షిణ కొరియా గగనతలంలోకి వదులుతోంది. ఇప్పటి వరకూ 5,500కిపైగా చెత్త బెలూన్లను ఉత్తర కొరియా వదిలినట్లు అంచనా. అయితే, ఈ బెలూన్ల కారణంగా దక్షిణ కొరియాలో విమాన రాకపోకలపై తీవ్ర ప్రభావం పడుతోంది. రన్ వేలపై బెలూన్లు పడడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. పలు విమానాశ్రయాలు తరచూ మూతపడుతున్నాయి. ఆ చెత్త బెలూన్ల కారణంగా జూన్ నుంచి దక్షిణ కొరియా రాజధాని సియోల్‌కు చెందిన రెండు విమానాశ్రయాల్లోని రన్‌వేలను మూసివేయాల్సి వచ్చింది. జూన్ 1 నుంచి ఇచియాన్, గింపో ఎయిర్‌పోర్టుల్లో మొత్తం రన్‌వేలను దాదాపు 20 రోజుల్లోనే మూసివేయాల్సి వచ్చిందని దక్షిణ కొరియా అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత బిజీగా ఉండే ఎయిర్ పోర్టులలో ఇచియాన్ విమానాశ్రయం కూడా ఒకటి. అలాంటి ఎయిర్ పోర్టును ఉత్తర కొరియా వదిలిన 'చెత్త' బెలూన్ల కారణంగా జూన్ 1 నుంచి ఇప్పటి వరకు దాదాపు 413 నిమిషాలు (ఆరు గంటలకు పైగా) మూసేయాల్సి వచ్చిందని దక్షిణ కొరియా డెమొక్రటిక్ పార్టీ సభ్యుడు యంగ్ బూ నామ్ పేర్కొన్నారు. సోమవారం కూడా ఈ ఎయిర్ పోర్టును దాదాపు గంటన్నర పాటు (90 నిమిషాలు) మూసివేశారని వివరించారు. ఈ బెలూన్ల కారణంగా ల్యాండింగ్ ఆలస్యం, మార్గం మళ్లింపు భయాలతో విమానాలు అత్యధిక ఇంధనాన్ని తీసుకెళ్లాల్సి వస్తోందన్నారు.

## మీటూ కేసులో మలయాళ నటుడు ఇడవేల బాబు అరెస్ట్




మలయాళ సినీ ఇండస్ట్రీలో ప్రస్తుతం మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఆ చిత్ర పరిశ్రమలోని మహిళలపై జరుగుతోన్న వేధింపులపై కేరళ ప్రభుత్వం జస్టిస్ హేమ కమిటీ ని ఏర్పాటు చేయగా.. ఈ కమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. చాలామంది ప్రముఖ నటీనటులు, దర్శకులు, రాజకీయ నేతలు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలోనే అత్యాచారం కేసులో మలయాళ నటుడు, అమ్మ మాజీ ప్రధాన కార్యదర్శి ఇడవేల బాబు అరెస్ట్ అయ్యారు. ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబుని ప్రత్యేక దర్యాప్తు బృందం తాజాగా అరెస్ట్ చేసింది.ఓ మహిళా నటి ఎర్నాకులం టౌన్ నార్త్ పోలీస్ స్టేషన్‌లో ఇడవేల బాబుపై ఫిర్యాదు చేసింది. ఇడవేల తనపై అత్యాచారం చేశాడంటూ ఆరోపించింది. అమ్మ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో సభ్యత్వం కోసం కలూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లగా తనపై అత్యాచారానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది. నటి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలోనే దర్యాప్తు అధికారులు బాబుని అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు ఓ నటిని రేప్ చేశారన్న ఆరోపణల కేసులో కేరళ అధికార పార్టీ ఎమ్మెల్యే, నటుడు ముఖేశ్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం మంగళవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆయనను బెయిల్‌పై విడుదల చేసింది.



## ‘దేవర’లోని చుట్టమల్లే చుట్టేస్తాందే పాట పాడిన అలియా భట్



ఎన్టీఆర్ ‘దేవర’ ఫీవర్ బాలీవుడ్ వరకు పాకింది. ఇప్పటికే ఈ సినిమాలోని పాటలను సోషల్ మీడియాలో నెటిజన్లు రీల్స్ చేస్తూ అలరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీలోని చుట్టమల్లే చుట్టేస్తాందే అనే పాటను బాలీవుడ్ నటి అలియా భట్ పాడింది. అలియా భట్ కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం ‘జిగ్రా’. ఈ సినిమాను ధర్మ ప్రోడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహర్ నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాతో పాటు దేవర సినిమాను కరణ్ జోహర్ బాలీవుడ్‌లో పంపిణీ చేస్తున్నాడు. ఇక ఈ రెండు సినిమాలు విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్‌లో భాగంగా ‘దేవర’ కా ‘జిగ్రా’ పేరిటా ఒక ఇంటర్వ్యూ నిర్వహించాడు. ఈ ఇంటర్వ్యూలోనే ఎన్టీఆర్ దేవర సినిమాతో పాటు అలియా భట్ తన ‘జిగ్రా’ సినిమా విశేషాలను పంచుకుంది. అయితే ఈ ఇంటర్వ్యూలో అలియా భట్ దేవర సినిమాలోని చుట్ట మల్లే చుట్టేస్తాందే పాటను పాడింది. తెలుగులో పాడిన ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




అలియా భట్


## జానీ మాస్టర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించొద్దు.. పోలీసులకు రంగారెడ్డి కోర్టు ఆదేశం

లైంగిక దాడి కేసులో జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు షాక్ తగిలింది. ఆయనను 4 రోజుల పోలీస్ కస్టడీకి రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ఫోక్సో కోర్టు అనుమతించింది. ఈ మేరకు బుధవారం తీర్పు వెలువరించింది. జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న సినీ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ నార్సింగి పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. నాలుగేండ్ల నుంచి జానీ మాస్టర్ తనను లైంగికంగా వేధించడంతోపాటు బెదిరింపులకు, బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడినట్టు బాధితురాలు ఆరోపిస్తున్నందున పూర్తిస్థాయి విచారణ నిమిత్తం ఆయనను కస్టడీకి అప్పగించాలని ఆ పిటిషన్‌లో



కోరారు.పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు తీర్పును బుధవారానికి వాయిదా వేసింది. ఇవాళ జానీ మాస్టర్‌ను కస్టడీకి అనుమతిస్తూ తీర్పు వెలువరించింది. అయితే, జానీ మాస్టర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించొద్దని, న్యాయవాది సమక్షంలోనే విచారించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు తీర్పుతో పోలీసులు జానీ మాస్టర్‌ను ఇవాళ కస్టడీకి తీసుకుని విచారించనున్నారు.అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌పై లైంగిక వేధింపుల కేసులో జానీ మాస్టర్‌ను ఈ నెల 19న పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.లైంగిక వేధింపుల కేసు, పోక్సో కింద కేసులు నమోదవడంతో జానీ పరారీలో ఉండగా.. పోలీసులు గోవాలో అదుపులోకి తీసుకున్నారు. సైబరాబాద్ పోలీసుల బృందం జానీని హైదరాబాద్‌కు తరలించి.. ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌ను విధించింది. ప్రస్తుతం జానీ మాస్టర్ చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు.

## రా మచ్చా మచ్చా.. రామ్ చరణ్ ‘గేమ్‌ఛేంజర్’ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్.!





మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఫ్యాన్స్‌తో పాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో గేమ్‌ఛేంజర్ ఒకటి. టాలీవుడ్? స్టార్? హీరో రామ్? చరణ్ ? తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో ఈ సినిమా రానుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను 2024 క్రిస్మస్? కానుకగా డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్.అయితే ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇవ్వనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ ‘రా మచ్చా మచ్చా’ అనే పాట ప్రోమోను సెప్టెంబర్ 28న విడుదల చేయనున్నట్లు తెలిపింది. అయితే ఫుల్ సాంగ్‌ను ఎప్పుడు విడుదల చేస్తుంది అనేది మాత్రం ప్రకటించలేదు. అనంత్ శ్రీరామ్ రాసిన ఈ పాటకు థమన్ సంగీతం అందించాడు.

## గుమ్మడికాయ కొట్టిన కిరణ్ అబ్బవరం ‘క’




టాలీవుడ్ యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘క’ ఈ సినిమాకు సుజీత్, సందీప్ ఇద్దరు దర్శకులు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. కిరణ్ శ్రీమతి రహస్య గోరక్ పర్యవేక్షిస్తున్నారు. కిరణ్ అబ్బవరం సొంత బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌ను విడుదల చేయగా.. టైం ట్రావెల్ కథతో ఇంట్రెస్టింగ్‌గా సాగింది. ఇదిలావుంటే తాజాగా ఈ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా మూవీ టీం నుంచి ఫొటోను పంచుకున్నారు. దీంతో ఈ మూవీని అక్టోబర్ చివరి వారంలో విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.మరోవైపు ఈ సినిమాలో ఆయ్ చిత్రం ఫేం నయన్ సారిక సత్యభామ అనే పాత్రలో కనిపించనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం పోస్ట్‌మాన్‌గా నటిస్తున్నట్లు తెలుస్తుంది. కిరణ్ అబ్బవరం సోంత బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

## సరిపోదా శనివారం ఓఎస్‌టీ.. ఓటీటీ డెబ్యూకు ముందే నాని ఫ్యాన్స్‌కు సర్‌ప్రైజ్



న్యాచురల్ స్టార్ నాని రీసెంట్‌గా సరిపోదా శనివారం సినిమాతో హిట్ అందుకున్నాడని తెలిసిందే. ప్రస్తుత ఈ సక్సెస్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తూనే.. మరోవైపు కొత్త సినిమాల షూటింగ్స్‌తో బిజీగా మారిపోయాడు. కాగా థియేటర్లలో అందరినీ ఇంప్రెస్ చేసిన ఈ చిత్రం ఓటీటీలో కూడా పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాంలో సెప్టెంబర్ 26 ఉంచి స్ట్రీమింగ్ కానుంది.

ఈ చిత్రం ఓటీటీలో డెబ్యూ ఇవ్వనున్న నేపథ్యంలో ఆసక్తికర అప్‌డేట్ తెరపైకి వచ్చింది. సరిపోదా శనివారం నుంచి జేక్స్ బిజోయ్ కంపోజ్ చేసిన (ఓఎస్‌టీ) ఒరిజినల్ సౌండ్ ట్రాక్‌ను విడుదల చేసింది. సినిమాలోని ప్రతీ సన్నివేశాన్ని ఎలివేట్ చేయడంలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కీ రోల్ పోషించిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఓఎస్‌టీని విని మీరూ ఎంజాయ్ చేయండి మరి.వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయగా.. ఇతర భాషల్లో టైటిల్‌తో రిలీజయింది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటించగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటించాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించారు.

## సత్తా చాటుతాం..మెగాటోర్నీ సన్నాహాల్లో ముందున్నాం



**ముంబై–నవభూమి:** ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్‌లో సత్తాచాటుతామని భారత మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ ధీమా వ్యక్తం చేసింది. వచ్చే నెల 3వ తేదీ నుంచి యూఏఈ వేదికగా మొదలవుతున్న మెగాటోర్నీ కోసం మంగళవారం టీమ్‌ఇండియా బయల్దేరి వెళ్లింది. ఇన్నాళ్లు అందని ద్రాక్షగా ఊరిస్తూ వస్తున్న టీ20 ప్రపంచకప్‌ను ఈసారైనా ఒడిసిపట్టుకోవాలన్న పట్టుదలతో ఉన్న భారత్ ఆ దిశగా ముందుకెళుతున్నది. యూఏఈకి వెళ్లే ముందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్‌తో పాటు చీఫ్ కోచ్ అమోల్ మజుందార్, చీఫ్ సెలెక్టర్ నీతూ డేవిడ్ పాల్గొన్నారు. వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్‌లో టీ20 ప్రపంచకప్ జరుగాల్సి ఉన్నా..అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా టోర్నీని యూఏఈకి మారుస్తూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. మెగాటోర్నీలో భాగంగా భారత్ తమ తొలి మ్యాచ్‌లో అక్టోబర్ 4న న్యూజిలాండ్‌తో తలపడనుంది. 2009లో మొదలైన ఈ మెగాటోర్నీలో భారత్ ఇప్పటి వరకు ఒక్కసారే(2020) ఫైనల్ చేరుకోగా, గతేడాది సెమీఫైనల్లోనే నిష్క్రమించింది. ఏండ్లుగా అందకుండా పోతున్న పొట్టి కప్‌ను ఈసారి ఒడిసిపట్టుకునేందుకు భారత్ తహతహలాడుతున్నది.

## రంజీ ప్రాబబుల్స్‌లో కోహ్లీ, పంత్




**న్యూఢిల్లీ–నవభూమి:** మేటి బ్యాటర్ విరాట్ కోహ్లీ, మరో బ్యాటర్ రిషబ్ పంత్.. ఇద్దరు మళ్లీ రంజీ జట్టు ప్రాబబుల్స్‌లో ఉన్నారు. ఢిల్లీ జట్టు తరపున రిలీజైన 84 మంది జాబితాలో ఆ ఇద్దరు బ్యాటర్ల పేర్లు కూడా ఉన్నాయి. నిజానికి రంజీ సీజన్‌లో ఇద్దరూ అందుబాటులో లేకున్నా.. ఆ ఇద్దర్ని మాత్రం ఢిల్లీ రంజీ జట్టు ప్రాబబుల్స్‌లో చోటు కల్పించారు. ఇశాంత్ శర్మకు ఆ లిస్టులో చోటు దక్కలేదు. మయాంక్ యాదవ్ ఆ ప్రాబబుల్స్ బృందంలో ఉన్నాడు. విరాట్ కోహ్లీ చివరిసారి 2012లో రంజీ ట్రోఫీ ఆడాడు. ఘజియాబాద్‌లో అతను యూపీ జట్టుతో తలపడ్డాడు. పంత్ కూడా చివరిసారి కోవిడ్‌కు ముందు రంజీల్లో ఆడాడు. ప్రోటోకాల్ ప్రకారం లిస్టును తయారు చేశామని, ఒకవేళ వాళ్లు కావాలంటే రంజీల్లో ఆడుకోవచ్చు అని ప్రాబబుల్స్ లో పేర్లు పెట్టినట్లు డీడీసీఏ అధికారి తెలిపారు.

## హ్యారీ బ్రూక్స్ సెంచరీ.. ఆసీస్‌పై 46 రన్స్ తేడాతో విక్టరీ



**చెస్టర్ లీ స్ట్రీట్–నవభూమి:** ఆస్ట్రేలియాతో జరిగిన మూడవ వన్డేలో ఇంగ్లండ్ డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 46 రన్స్ తేడాతో విజయం సాధించింది. దీంతో అయిదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆస్ట్రేలియా ఆధిక్యాన్ని 2–1కి తగ్గించింది ఇంగ్లండ్. మూడవ వన్డేలో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 304 రన్స్ చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 60, గ్రీన్ 42, అలెక్స్ క్యారీ 77, మ్యాక్స్‌వెల్ 30, హార్డీ 44 రన్స్ చేశారు. ఆ తర్వాత భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ ఓ దశలో 11 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయింది.అయితే ఆ సమయంలో క్రీజ్‌లోకి దిగిన ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ .. సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. 94 బంతుల్లోనే సెంచరీ కొట్టాడు. అతని ఇన్నింగ్స్‌లో 13 ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. అయితే వర్షం కారణంగా ఆట నిలిచిపోయింది. కానీ అప్పటికే డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం ఇంగ్లండ్ విక్టరీ ఖాయమైంది.


Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**